జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి శనివారం 1 మార్చి 2025 సంపుటి : 15 సంచిక : 180 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## మార్చి 15 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు

- దక్షిణాదికి బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగితే పలువురి పేర్లు పరిశీలించే అవకాశం
- నూతన సారథి పేరును మార్చి 15వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం
- పార్టీ సంస్థాగత ఎన్నికలు 12 రాష్ట్రాల్లో పూర్తికాగా, మరో 6 రాష్ట్రాల్లో పార్టీ విభాగం చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.
- ఆ ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం మరో 6 రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకునేందుకు కసరత్తు


# ఏపీ బడ్జెట్.. రూ. 3.22 లక్షల కోట్లు

- వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు
- అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2.51 లక్షల కోట్లు
- రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నా
- అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల
- వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడు



ప్రజాజ్యోతి అమరావతి

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ప్రవేశపెట్టారు. రూ.3.22 లక్షల కోట్లతో బడ్జెట్‌ను సభ ముందుకు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.48వేల కోట్లు కేటాయించారు. రెవెన్యూ వ్యయం రూ.2,51,162 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.40,635 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు, ద్రవ్య లోటు రూ.79,926 కోట్లుగా అంచనా వేశారు. అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, ఏపీ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు కోసం బడ్జెట్‌లో రూ. 6,705 కోట్లు కేటాయించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం పయ్యావుల కేశవ్ మాట్లాడు తూ.. రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పుల తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఏపీ మిగిలిందని - మిగతా3లో



## మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం

- ఇస్రో ఛీఫ్ నారాయణన్..
- "ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది
- కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము.



## ముంబై తీరంలో ఘోర ప్రమాదం..

- జాలర్లను రక్షించిన సైన్యం
- జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది
- భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు.

## మళ్ళీ టికెట్ దక్కాలంటే పనితీరు మారాలి

- బడ్జెట్ కూర్పు ను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి... గ్రూపులు సహించను
- టీడీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు హితబోధ
- పార్టీని వదిలేస్తే అందరం మునుగుతాం: కేడర్ కు చంద్రబాబు వార్నింగ్
- పార్టీ పునర్నిర్మాణంపై అందరూ దృష్టి పెట్టాలన్న చంద్రబాబు



# మార్చి 15 కల్లా బీజేపీకి కొత్త అధ్యక్షుడు



**న్యూఢిల్లీ:** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వారసుని ఎన్నికపై కసరత్తు జరుగుతోంది. నూతన సారథి పేరును మార్చి 15వ తేదీలోగా పార్టీ అధిష్ఠానం ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. పార్టీ సంస్థాగత ఎన్నికలు 12 రాష్ట్రాల్లో పూర్తికాగా, మరో 6 రాష్ట్రాల్లో పార్టీ విభాగం చీఫ్‌లను ఎన్నుకోవాల్సి ఉంది.

బీజేపీ రాజ్యాంగం ప్రకారం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభించడానికి ముందు సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. ఆ ప్రకారం జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం మరో 6 రాష్ట్రాల్లో యూనిట్ చీఫ్‌లను ఎన్నుకునేందుకు కసరత్తు జరుగుతోందని చెబుతున్నారు. ఇందులో భాగంగా వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్న తమిళనాడు, పశ్చిమబెంగాల్, అసోం, గుజరాత్ రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రణాళికలను పార్టీ చేపట్టినట్టు తెలుస్తోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగాల్సి ఉండటంతో ఎలాంటి మార్పులు ఉండకపోవచ్చని చెబుతున్నారు. కాగా, పార్టీ జాతీయ అధ్యక్షుడి పేరును సూచించాల్సిందిగా ఆయా రాష్ట్రాల ఇన్‌చార్జ్‌లను అధిష్ఠానం ఇప్పటికే కోరినట్టు తెలుస్తోంది. అయితే ఇటీవల కాలంలో బీజేపీ అనూహ్య నిర్ణయాలు తీసుకుంటున్నందున పార్టీ అధ్యక్ష పదవికి ఎవరికి దక్కుతుందనే విషయం చివరివరకూ ఉత్కంఠగా ఉండవచ్చని చెబుతున్నారు. కొత్త నాయకుడికి ఇటు పార్టీతోనూ, ఆర్‌ఎస్‌ఎస్‌తోనూ సత్సంబంధాలు ఉండటంతో పాటు కుల ప్రాతినిధ్యం, రీజనల్ డైనమిక్స్ వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా 2019లో పగ్గాలు చేపట్టగా, 2020లో లాంఛనంగా ఎన్నికయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీకాలం 2024 జూలై వరకూ పొడిగించారు. నడ్డాను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుని ఆరోగ్యశాఖను అప్పగించినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల క్రమంలో ఆయన జాతీయ అధ్యక్షుడిగా కూడా కొనసాగుతూ వచ్చారు. పార్టీ రాజ్యాంగం ప్రకారం ఒకరికి ఒకే పదవి ఉండాలనే క్రమంలో కొత్త నాయకుడికి బాధ్యత అప్పగించేందుకు బేజీపీ అధిష్ఠానం తాజాగా కసరత్తు చేస్తోంది.


దక్షిణాదికి అవకాశం?

పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఈసారి దక్షిణాది రాష్ట్రాలకు అవకాశం ఉండవచ్చనే ఒక ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీజేపీ బలం పెంచుకుంటూ ముందుకెళ్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వంతో కలిసి అధికారం పంచుకుంటోంది. ఈక్రమంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఒకరికి పార్టీ అధ్యక్ష పగ్గాలు అప్పగించే అవకాశాలు ఉండవచ్చని అంటున్నారు. గతంలోనూ దక్షిణాదికి ప్రాధాన్యత కల్పించిన సందర్భాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెదిన బంగారు లక్ష్మణ్ 2000-2001 మధ్య పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. అనంతరం తమిళనాడుకు చెందిన జానా కృష్ణమూర్తి 2001-2002 మధ్య, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎం.వెంకయ్యానాయుడు 2002-2004 మధ్య పార్టీ అధ్యక్ష పగ్గాలు చేపట్టారు.

రేసులో ఎవరు?

దక్షిణాదికి బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడం జరిగితే పలువురి పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారిలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, డాక్టర్ కె.లక్ష్మణ్ - ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, వనతి శ్రీనివాసన్- మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు ఉండవచ్చు. మహిళా నేతకు అధ్యక్ష పగ్గాలు అప్పగిస్తే మాత్రం ఒక మహిళకు బీజేపీ మొదటిసారి పార్టీ పగ్గాలు అప్పగించినట్టవుతుంది.

## మార్చి 15 నుంచి స్పేడెక్స్ ప్రయోగాలు తిరిగి ప్రారంభం..




భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మార్చి 15 నుంచి 'స్పాడెక్స్' మిషన్ కింద మళ్ళీ ప్రయోగాలు ప్రారంభించనుందని.. ఇస్రో చీఫ్ వి. నారాయణన్ వెల్లడించారు. గతనెల జనవరి 16, 2025న తొలిసారి నింగిలో ఉపగ్రహాలను ఇస్రో విజయవంతంగా అనుసంధానం చేయడంతో.. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇస్రో మళ్లీ స్పేడెక్స్ కింద మార్చి 15 నుంచి ప్రయోగాలు మొదలుపెట్టనుంది. ఈ సారి భవిష్యత్ ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిజ్ఞానాలను సమకూర్చుకునేందుకు.. చేజర్, టార్గెట్ అనే రెండు ఉపగ్రహాలను వేరు చేసి తిరిగి కలిపేందుకు ప్రయత్నించబోతోంది.

**అసలు ప్రయోగం మార్చి 15 నుంచి.. ఇస్రో చీఫ్..**

"ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ ఉపగ్రహం దీర్ఘవృత్తాకార కక్ష్యలో ఉంది. కాబట్టి, ప్రతి రెండు నెలలకు ఒకసారి మాకు ప్రయోగానికి 10-15 రోజులు అనుకూలిస్తాయి. ప్రస్తుతం ఉపగ్రహాలను వేరు చేయడానికి, రీడాక్ చేయడానికి 'సిమ్యులేషన్' ప్రయోగాలను నిర్వహిస్తున్నాము. ఇప్పటికే ఒక ప్రణాళిక సిద్ధం చేశాం. మార్చి 15 నుంచి 'స్పేడెక్స్' ఉపగ్రహాలపై ప్రయోగాలు చేపడతామని" ఇస్రో చైర్మన్ వి నారాయణన్ జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పేర్కొన్నారు. గతేడాది డిసెంబర్ 30న ఇస్రో 'స్పాడెక్స్' మిషన్‌ను ప్రారంభించింది. అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను డాక్ చేసే ప్రయోగాన్ని ప్రదర్శించడానికి ఇస్రో అప్పుడు 'స్పాడెక్స్01, 'స్పాడెక్స్02 అనే రెండు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనేక ప్రయత్నాల తర్వాత ఇస్రో 2025 జనవరి 16న ఈ విజయాన్ని సాధించింది.

## ముంబై తీరంలో ఘోర ప్రమాదం




**ముంబై:** అరేబియా సముద్రంలో ఘోర ప్రమాదం తప్పింది. శుక్రవారం ఉదయం జాలర్లతో వెళ్లిన ఓ బోటు మంటల్లో చిక్కుకుంది. అయితే భారత సైన్యం సకాలంలో స్పందించడంతో అందులో ఉన్నవాళ్లంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు. శుక్రవారం వేకువజామున రాయ్‌గఢ్ జిల్లా అక్షి అలీబాగ్ వద్ద సముద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మంటలు చెలరేగి బోటు నుంచి పొగ వస్తుండడం గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన ఇండియన్ కోస్ట్ గార్డ్, ఇండియన్ నేవీలు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించాయి. బోటులో చిక్కుకున్న జాలర్లను క్షేమంగా బయటకు తెచ్చాయి. బోటు 80 శాతం కాలిపోగా.. 20 మంది జాలర్లు ప్రమాదం నుంచి బయటపడినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన బోటు స్సాకరక్షి గ్రామానికి చెందిన రాకేష్ మూర్తికి

# కుంభమేళలో 65 కోట్ల మంది... ఎలా లెక్కించారంటే..



**లక్నో :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహా కుంభ్‌నగర్‌లో నిర్వహించిన మహా కుంభమేళా ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళాను యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం.. చిన్న చిన్న ఆటంకాలు మినహా ఘనంగా పూర్తి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా రికార్డు సృష్టించిన ఈ ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు 65 కోట్లకుపైగా మంది భక్తులు వచ్చినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ సంఖ్య.. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనాల తర్వాత ఉంటుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అసలు ఈ 65 కోట్లకుపైగా మంది భక్తులు.. ప్రయాగ్‌రాజ్ వచ్చారని.. ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఎలా లెక్కించింది అనేది ఇప్పుడు తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.మహా కుంభమేళా నిర్వహణలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను యూపీ ప్రభుత్వం విస్తృతంగా ఉపయోగించింది. 4 వేల ఎకరాల వైశాల్యంలో 2750 సీసీ కెమెరాలను 24 గంటలు పనిచేశాయి. వాటిలో 250 ఏఐ ఆధారిత కెమెరాలు ఉన్నాయి. ఇవన్నీ సమాచారాన్ని కమాండ్ సెంటర్ కు నిరంతరం అందించాయి. ఎంతమంది వస్తున్నారు,పార్కింగ్ స్థలంలో వాహనాలు సంఖ్య, కూడళ్లలో రద్దీ పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేశారు.అయితే మహా కుంభమేళాకు భక్తులు వచ్చే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-ఏఐతో కూడిన సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. వీటి వల్ల రోజువారీగా మహా కుంభమేళాకు ఎంత మంది భక్తులు వచ్చారు అనేది లెక్కించారు. కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడానికి ఏఐని ఉపయోగించినట్లు డివిజనల్ కమిషనర్ విజయ్ విశ్వాస్ వెల్లడించారు. అయితే ఈ ఏడాది జనవరి 13వ తేదీన ప్రారంభం అయిన మహా కుంభమేళా 45 రోజుల పాటు సాగి.. బుధవారం(ఫిబ్రవరి 26) మహా శివరాత్రి సందర్భంగా ముగిసింది. కానీ రద్దీగా గుంపులు గుంపులుగా ఉండే జనాన్ని లెక్కించేందుకు ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్‌ను ఉపయోగించడం ఏడాది ముందు నుంచే ప్రారంభించినట్లు తెలిపారు. అయితే ఈ ఏఐ ద్వారా , జన సాంద్రతను అంచనా వేయడానికి 2024 మాఘ మేళా నుంచే వీడియో ఫుటేజ్‌పై ట్రైనింగ్ చేసినట్లు పేర్కొన్నారు.ఇక మొట్టమొదటిసారి అండర్ వాటర్ డ్రోన్లను అధికారులు.. ఈ మహా కుంభమేళాలో ఉపయోగించారు. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు ఈ అండర్ వాటర్ డ్రోన్లు ఎంతో ఉపయోగపడ్డాయి. ఈ ఏఐ కెమెరాలను మహా కుంభమేళా జరిగే మహా కుంభ్ నగర్ మొత్తం ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేట్ ట్రాన్స్‌ఫర్ కోసం ఆ కెమెరాలన్నింటిని ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా సెంట్రల్ సర్వర్లకు లింక్ చేశారు.ఈ క్రమంలోనే ఆ వీడియో ఫుటేజీని ప్రాసెస్ చేయడానికి రెండు ఏఐ మోడల్స్ కలిసి పనిచేశాయి. అందులో ఒకటి మొత్తంగా జనసాంద్రత ఎంత ఉందో అంచనా వేయడానికి.. మరో ఏఐ మోడల్.. గుంపులోని ప్రతీ ఒక్కరి కదలికలను ట్రాక్ చేయడానికి ఉపయోగించారు. ప్రత్యేకంగా రూపొందించిన అల్గారిథమ్ ద్వారా కెమెరాల్లో రికార్డ్ అయిన రా డేటాను ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సేకరించిన డేటాతో పోల్చి ప్రాసెస్ చేశారు. ఆ తర్వాత తుది సమాచారాన్ని ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్

# ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్లపై కొరడా..

**న్యూఢిల్లీ:** దేశరాజధానిలో ట్రాఫిక్ జామ్‌లు, చొరబాటుదార్ల సమస్యపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఆదేశించారు. ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిపై శుక్రవారంనాడిక్కడ జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఆయన సమీక్షించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, హెూం మంత్రి ఆశిష్ సూద్, సీనియర్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర హెూం శాఖ కార్యదర్శి, ఐబీ చీఫ్, ఎంహెచ్‌ఏ సీనియర్ అధికారులు సైతం పాల్గొన్నారు. దేశంలోకి బంగ్లాదేశ్, రోహింగ్లా చొరబాటుదారులకు సహకరించే నెట్‌వర్క్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అమిత్‌షా ఆదేశించారు.

ఢిల్లీలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంచనాలకు అనుగుణంగా సత్వర అభివృద్ధి, సురక్షిత ఢిల్లీ దిశగా రెట్టించిన వేగంగా పనిచేయాలని అమిత్‌షా ఆదేశించారు. దేశంలో బంగ్లాదేశీ, రోహింగ్యా చొరబాటుల అక్రమ ప్రవేశానికి డాక్యుమెంట్లు సృష్టించి, ఇక్కడే ఉండేలా సహకరిస్తున్న నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం మోపాలి. దేశభద్రతకు అక్రమ చొరబాటులు విఘాతం. దీనిపై కఠినంగా వ్యవహరించి, అక్రమ చొరబాటుదార్లను గుర్తించి, వారిని వెనక్కి పంపాలి. ఢిల్లీలోని అంతర్రాష్ట్ర ముఠాలను గుర్తించి కఠినంగా వ్యవహరించేందుకు ఢిల్లీ పోలీసులు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. నార్కోటిక్ కేసులను సీరియస్‌గా తీసుకుని నెట్‌వర్క్ మొత్తాన్ని ధ్వంసం చేయాలి. ఢిల్లీలో నిర్మాణాలకు సంబంధించిన అంశాల్లో ఢిల్లీ పోలీసుల అనుమతి అవసరం లేదు. 2020 ఢిల్లీ అలర్ల కేసులను సత్వర పరిష్కారానికి స్పెషల్ ప్రాసిక్యూటర్లను ఢిల్లీ ప్రభుత్వం నియమించుకోవచ్చు. అదనపు పోస్టుల భర్తీ ప్రక్రియను ఢిల్లీ పోలీసులు సత్వరం ప్రారంభించవచ్చు. డీసీపీ స్థాయి అధికారులు పోలీసులు స్టేషన్లకు వెళ్లి, పబ్లిక్ హియరింగ్ క్యాంపులు నిర్వహించడం ద్వారా ప్రజాసమస్యలు పరిష్కరించాలి. మహిళలు, పిల్లల భద్రత కోసం జేజే క్లస్టర్లలో కొత్త సెక్యూరిటీ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. ఢిల్లీ పోలీసులు నిత్యం ట్రాఫిక్ జామ్‌లతో ఉన్న ప్రాంతాలను గుర్తించాలి. ఢిల్లీ పోలీస్ కమిషనర్, చీఫ్ సెక్రటరీ కలిసి సమస్యకు సత్వర పరిష్కారం కనుగొనాలి. ప్రజలకు ట్రాఫిక్ జామ్‌ల నుంచి ఉపశమనం కలిగించాలి. నీళ్లు ఎక్కడైతే నిలిచిపోతున్నాయో గుర్తించేందుకు "మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్"ను ఢిల్లీ ప్రభుత్వం సిద్ధం చేయాలి.

**FORM IV**
**(Rule 8)**

**UNDER THE PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867 STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS ABOUT NEWSPAPER PRAJA JYOTHI**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | PLOT NO.3, FLAT NO.13, SURYA SAROJ APARTMENTS, HUDA COMPLEX, SAROOR NAGAR, DIST. RANGA REDDY-500035, TELANGANA |
| 2. RNI NO. | : | APTEL/2010/36516 |
| 3. Periodicity of its publication | : | DAILY |
| 4. Printer's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 5. Publisher's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 6. Editor's Name | : | V. SRINIVAS REDDY |
| Nationality | : | INDIAN |
| Address | : | H.No. 1-2-125/1, PITHRUCHAYA NILAYAM, SHANTHI NAGAR, ADILABAD-504001 TELANGANA |
| 7. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital | : | SREE SESHASAI ENTERPRISES PLOT NO.98/1, CO-OPERATIVE INDUSTRIAL ESTATE, IDA, GANDHINAGAR, QUTHBULLAPUR MANDAL, DIST.MEDCHAL-MALKAJGIRI, TELANGANA<br>(1) V SRINIVAS REDDY H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S.<br>(2) V MANJULA REDDY H.No. 1-2-125/1, Shanti Nagar, Adilabad-504 001. T.S. |

I, V SRINIVAS REDDY, here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
**V. SRINIVAS REDDY**
**Publisher**

Date: 28.02.2025

# ఏపీ బడ్జెట్.. రూ. 3.22 లక్షల కోట్లు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. అయినప్పటికీ సీఎం చంద్రబాబు స్ఫూర్తితో బడ్జెట్ రూపొందించినట్లు చెప్పారు. 2014-19 మధ్య రాష్ట్రం రెండంకెల వృద్ధి సాధించిందన్నారు. సవాళ్లను ఎదుర్కోవ డంలో చంద్రబాబు.. ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామ న్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి పనులు పెద్దఎత్తున చేపడతామని చెప్పారు. మహారాష్ట్రకు ముంబయి, తెలంగాణకు హైదరాబాద్ ఎంత ముఖ్యమో.. మనకూ అమరావతి అంతే ముఖ్యమన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ముంబయి, హైదరాబాద్ నగరాలకు సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల వెల్లడించారు.



### బడ్జెట్‌లో కేటాయింపులు

రాజధానిని పట్టాలెక్కిస్తున్నామని చెప్పిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. ఈ బడ్జెట్ అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు కేటాయించారు. సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పలు పథకాలకు కార్యక్రమాలకు భారీ కేటాయింపులు జరిపారు. ఎన్టీఆర్ వైద్య భరోసాకు రూ.31,613 కోట్లు కేటాయించారు. తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.23,260 కోట్లు, వైద్యారోగ్య శాఖకు రూ.19,260 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.16,739 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు రూ.18,848 కోట్లకు చేరాయి. మూల ధన అంచనా వ్యక్తం రూ.32,712 కోట్లు నుంచి రూ.40,635 కోట్లకు పెరిగింది. జలవనరుల అభివృద్ధి బడ్జెట్ రూ.16,705 కోట్ల నుంచి రూ.18,020 కోట్లకు పెరిగింది. పాఠశాల విద్యకు గతంలో రూ. 29,909కోట్లు ఈసారి కేటాయింపులు రూ.31,806 కోట్లకు చేరాయి. గత బడ్జెట్‌లో పరిశ్రమలు వాణిజ్యం రూ. 3,127కోట్లు కాగా ఈసారి రూ.3,156 కోట్లు కేటాయించారు. యువజన, సాంస్కృతిక శాఖకు గతంలో 322కోట్లు కాగా ఈమారు రూ.469 కోట్లకు పెంచారు. పోలవరానికి రూ.6,705 కోట్లు కేటాయించారు. బీసీ సంక్షేమానికి గత బడ్జెట్‌లో రూ.39007 కోట్లు కేటాయించగా ఈసారి నిధులను రూ.47,456 కోట్లకు పెంచారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి వరుసగా గతంలో రూ.18497 కోట్లు, రూ.7557 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు ఎస్సీలకు రూ.20,281 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.8,159 కోట్లకు చేరాయి. ప్రకృతి సేద్యం ప్రోత్సాహానికి రూ.62 కోట్లు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ. 11,314 కోట్లు, మత్స్యకార భరోసాకు రూ.450 కోట్లను కూటమి ప్రభుత్వం కేటాయించింది. ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు, మనబడి పథకం కోసం రూ.3,486 కోట్లు, తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు, దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు కేటాయించింది.

### ఏపీ బడ్జెట్‌లో ఆ రంగానికి అధిక ప్రాధాన్యత

ఏపీ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగం కొనసాగుతోంది. రాష్ట్ర బడ్జెట్ తొలిసారి రూ. 3 లక్షలు కోట్లు దాటింది. సూపర్ సిక్స్, మేనిఫెస్టో హామీలకు, అభివృద్ధి పనులకు ఎక్కువ కేటాయింపులు జరపాల్సి రావడంతో ఏపీ బడ్జెట్ రూ.3 లక్షల కోట్లు దాటింది. ముఖ్యంగా 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి ప్రాధాన్యత కల్పించారు. సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు 2025-26 బడ్జెట్‌లో పెద్ద పీట వేశారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ. 20 వేలు ఇచ్చేలా కేటాయింపులు చేశారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇవ్వనున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో చదివే విద్యార్థులకు తల్లికి వందనం వర్తించనుంది. 1-12వ తరగతుల విద్యార్థులకు తల్లికి వందనం స్కీం వర్తించనుంది. విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం డబ్బులను ప్రభుత్వం జమచేయనుంది. స్కూళ్లు తెరిచే నాటికి తల్లికి వందనం పథకం అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు.

### ఆరోగ్య భీమా పథకం...

ఎటువంటి జాప్యం లేకుండా.. కార్పోరేట్ వైద్యం అందేలా హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలుపై బడ్జెట్‌లో ప్రస్తావించారు మంత్రి పయ్యావుల. ఈ ఏడాదిలోనే రూ. 25 లక్షలతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య బీమా పథకం అమలులోకి రానుంది. ఎన్టీఆర్ వైద్య సేవను కొనసాగిస్తూనే ఆరోగ్య బీమా పథకం అమలు చేయనున్నట్టు బడ్జెట్‌లో మంత్రి వెల్లడించారు.

### ఉచిత విద్యుత్

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, చేనేతలకూ ఉచిత విద్యుత్ అమలు చేయనున్నారు. చేనేత మగ్గాలపై ఆధారపడే వారికి 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ కేటాయించనుంది ప్రభుత్వం. అలాగే మరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించనున్నారు. నాయీ బ్రాహ్మణుల సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితం అందించేలా బడ్జెట్‌లో ప్రస్తావించారు. వృద్ధుల సంరక్షణ కోసం 12 వృద్ధాశ్రమాలు నిర్మించాలని నిర్ణయించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చాయి. టిడ్కో ద్వారా 2 లక్షల ఇళ్ల నిర్మాణానికి బడ్జెట్టులో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ప్రభుత్వం. ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఎస్సీలకు అదనంగా రూ. 50 వేలు, ఎస్టీలకు అదనంగా రూ. 75 వేలు ఇవ్వనున్నట్టు బడ్జెట్టులో వెల్లడించారు.

### మత్స్యకారుల కోసం...

చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు అందించే సాయాన్ని రూ. 10 వేల నుంచి రూ. 20 వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీపం 2.0 కింద నిధుల కేటాయింపు కేటాయించనున్నారు. అలాగే ఆదరణ పథకాన్ని కూటమి ప్రభుత్వం పునః ప్రారంభించింది

## సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్



-మొదటిపేజీ తరువాయి

క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా.. అభివృద్ధికి బాటలు వేసేదిగా ఈ బడ్జెట్ ఉందని ఆయన అభివర్ణించారు.

ప్రాధాన్యతల వారీగా అన్ని శాఖలకు కేటాయింపులు పెరగడంతో పాటు.. మూల ధన వ్యయాన్ని రూ.40,636 కోట్లకు పెంచడం ద్వారా మౌలిక వసతులు రాష్ట్రంలో పెరుగుతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా రాబోయే రోజుల్లో రాష్ట్ర రాబడి పెంపుదలకు బాటలు వేసినట్లు అయిందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, శాఖలకు తగిన కేటాయింపులు, సంక్షేమ ఫలాలపై తగిన దూరదృష్టితో ముందుకు వెళ్తున్న సీఎం చంద్రబాబు నాయుడికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు రైతాంగానికి మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఆయన అభినందనలు తెలిపారు. ఇక ఈ బడ్జెట్ కూర్పులో ఆర్థిక, ప్రణాళిక, వ్యవసాయ శాఖల అధికారులకు సైతం ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందనలు చెప్పారు.

గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అయితే గత ఎన్నికల వేళ.. తాము అధికారంలోకి వస్తే.. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని వైసీపీ అధినేత వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. దీంతో 2019 నాటి ఎన్నికల్లో ఆ పార్టీకి పట్టం కట్టారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ప్రజా సంక్షేమం పేరిట బటన్లు నొక్కడం ప్రారంభించింది.

అందుకోసం కేంద్రం నుంచి భారీగా అప్పులు తీసుకు వచ్చింది. దీంతో సంక్షేమం పేరిట ప్రజల ఖాతాల్లో నగదు వేయడం తప్పించి.. రాష్ట్రాభివృద్ధిని మాత్రం పట్టించుకొన్న పాపాన పోలేదు. దీంతో రాష్ట్రంలోని అన్ని రహదారుల పరిస్థితి దాదాపుగా పూర్తి అధ్వాన్నంగా మారాయి. ఇటువంటి పరిస్థితుల్లో 2024 ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. అదీకాక కూటమిలో బీజేపీ సైతం ఉంది.

ఈ నేపథ్యంలో కేంద్రంలోని మోదీ సర్కార్.. రాష్ట్రాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది. ఆ క్రమంలో రాజధాని అమరావతి నిర్మాణంతోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్‌ను సైతం పూర్తి చేసేందుకు వడి వడిగా అడుగుల వేస్తోంది. మరోవైపు చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం .. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలు తీసుకు వచ్చింది.. వస్తోంది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం ఒక్కొక్కటిగా ఈ ప్రభుత్వం అమలు చేస్తోంది.

## మళ్ళీ టికెట్ దక్కాలంటే పనితీరు మారాలి

అమరావతి



కష్టాల్లో కూడా మంచి బడ్జెట్‌ను ప్రజలకు అందించామని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ రూపకల్పన చేసినట్లు చెప్పారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బడ్జెట్‌ను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే లు, ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. వైకాపా పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ప్రజలు గుర్తించారన్నారు. రూ. 3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలదే అని అన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్యే లు అవగాహన పెంచుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కాలంటే ఎమ్మెల్యేల పనితీరులో మార్పు రావాలని చెప్పారు. మళ్లీ సభకు రావాలనే భావనతో ఎమ్మెల్యేల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలకు మధ్య సమన్వయం ఉండాలని స్పష్టం చేశారు. ఎక్కడా విభేదాలకు తావులేదని.. గ్రూపులు సహించ బోనని చంద్రబాబు తేల్చి చెప్పారు.

పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని టీడీపీ కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే సంకల్పంతో ఇప్పటి నుంచే పని చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని... దానిపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు. పార్టీని వదిలేస్తే అందరం మునిగిపోతామని హెచ్చరించారు. అసెంబ్లీ కమిటీ హాల్లో చంద్రబాబు టీడీఎల్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ మేరకు కీలక సూచనలు చేశారు.

నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. త్వరలోనే ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలను పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడతానని తెలిపారు. నేతలు అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని... అనవసరమైన విషయాల గురించి మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరించారు.

2019 ఎన్నికల సమయంలో వివేకా హత్య గురించి 'నారాసుర రక్తచరిత్ర' అనే పుస్తకాన్ని రాశారని... అదే నిజమని ప్రజలను నమ్మించారని చెప్పారు. వివేకా కూతురు సునీత కూడా అదే నిజమని నమ్మారని... ఆ తర్వాత నిజం తెలుసుకుని కోర్టుకు వెళ్లారని తెలిపారు. ఇటీవల జగన్ ఇంటి వద్ద చెత్త తగలబడితే... దాన్ని కూడా రచ్చ చేయాలని చూశారని... సీసీ కెమెరాల ఫుటేజీ ఇవ్వాలని పోలీసులు అడిగితే చేతులెత్తేశారని చెప్పారు. ఏప్రిల్ లోపు నామినేటెడ్ పదవులన్నింటినీ భర్తీ చేస్తామని చెప్పారు. వేసవిలో అతిసార కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తనతో కలిసి పాత వాళ్లు చాలా మంది ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయాణిస్తున్నారని, వాళ్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుందో తెలుసని... కొత్తవాళ్లు కూడా తన గురించి తెలుసుకోవాలని చెప్పారు. అందరూ కలిసి ప్రయాణం చేయాలని సూచించారు.

### జగన్ తో జాగ్రత్త... పూర్తి అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

జగన్ తో జాగ్రత్తగా ఉండాలని... జగన్ కుట్రల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. వివేకా హత్య, కోడికత్తి డ్రామాల నెపం మనపై వేశారని వెల్లడించారు. ఆనాడు మనం అప్రమత్తంగా లేక ఎన్నికల్లో నష్టపోయామని వివరించారు. అప్పటి ఇంటెలిజెన్స్ వ్యవస్థ కూడా ఆ కుట్రలను పసిగట్టలేకపోయిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇటీవల తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలోనూ కుట్రకోణం ఉందని అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ వద్ద జరిగిన ప్రమాదంపై సీసీ కెమెరా ఫుటేజ్ అడిగినా ఇవ్వలేదని ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో, టీడీపీ నేతలు ఏమరుపాటుగా ఉండొద్దని సూచించారు.

# కూటమి వంచన..

-మొదటిపేజీ తరువాయి

అన్ని వర్గాలను విస్మరించారు. ధరల స్థిరీకరణ కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.3వేల కోట్లు కేటాయించింది. కూటమి ప్రభుత్వం కేవలం రూ.300 కోట్లు మాత్రమే పెట్టింది" అని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మ స్తుతి, పరనిందాగానే బడ్జెట్ సాగింది. గత ప్రభుత్వాన్ని తిట్టడం.. చంద్రబాబు, లోకేష్‌ని పొగడడం తప్ప ఏమీ లేదు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కూటమి ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుంది. కూటమి ఇచ్చిన వాగ్దానాల్లో అరకొరగా ఒకటి రెండు తప్ప ఏమీ చేయలేదు. షూరిటీ కాదు.. ప్రజల మోసం అనాలి. మహిళలకు 15 వందలు, విద్యార్థులకు 15వేలు, రైతుకు 20వేలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కేటాయింపులు మాత్రం అరకొరగా ఉన్నాయి. 81లక్షల మంది విద్యార్థులు ఉంటే 12వేల కోట్లు కావాలి.. కానీ కేటాయింపులు 9400 కోట్లు కేటాయించారు. మిగిలినవి ఏ విధంగా ఇస్తారు. ఎక్కడ సేకరిస్తారు? చెప్పలేదు. 50 లక్షల మందికి గత ప్రభుత్వంలో రైతుభరోసా ఇచ్చాం" అని బొత్స పేర్కొన్నారు.



"అన్నదాత సుఖీభవ ఇస్తే రూ.12 వేల కోట్లు కావాలి. మహిళలు, నిరుద్యోగుల ఊసే లేదు. ఉచిత బస్సు మాట లేదు.. ఉలుకు పలుకే లేదు. రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గత ప్రభుత్వంలో 3వేల కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం పెడితే.. ఇప్పుడు సున్నా తీసేసి 300 కోట్లు పెట్టారు. మిర్చి రైతుల సమస్య పై పోరాటం చేస్తే జగన్‌పై కేసు పెట్టారు. ఒక్కో కిలో, ఒక్క క్వింటా, ఒక్క బస్తా అయినా కొన్నారా?. ఎంతసేపు పొగుడుకోవడం తప్ప రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. బడ్జెట్ పై పూర్తి అధ్యయనం చేసిన తర్వాత మాట్లాడతా. ప్రజలనిమాటలతో గారడి చేసి మోసం చేసే బడ్జెట్ ఇది." అంటూ బొత్స ధ్వజమెత్తారు.

### అంకెలే తప్ప అభివృద్ధి కానరాలేదు: ఎమ్మెల్సీ రవిబాబు

చంద్రబాబు, లోకేష్ ని పొగిదేందుకే సరిపోయింది. వెనుక బడిన తరగతుల అభివృద్ధి కి కేటాయింపులు లేవు. ఉత్పాదక రంగంపై కేటాయింపులు జరిగితే అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఉత్పాదకరంగంపై కేటాయింపులు లేవు. ప్రజలకు ఇచ్చిన హామీని పూర్తిగా మరిచారు. నిరుద్యోగులకు 3వేల హామీ బడ్జెట్‌లో లేదు. ఉత్పాదకరంగంపై కేటాయింపులు లేకుండా సంపద సృష్టి అంటే కేవలం మోసం చేయడమే.

### బడ్జెట్ పేరుతో మోసం: ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

ఇది పేదల వ్యతిరేక బడ్జెట్.. ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలను మోసం చేశారు. జగన్ కంటే ఎక్కువ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చాకా ఒక్క హామీ అమలు చేయలేదు. మహాశక్తికి కేటాయింపులే లేవు. నిరుద్యోగులను రూపాయి కూడా కేటాయింపు చేయకుండా నిట్టనిలువునా ముంచారు. 12 వేల కోట్లు తల్లికి వందనంకి కావాలి.. కానీ కేటాయింపులు అరకొరగా కేటాయించారు. రైతుల్ని మోసం చేశారు. కోటి 55 లక్షల మంది దీపం పథకానికి అర్హులైతే.. 95లక్షల కి కుదించారు..4వేల కోట్లు అవసరం ఐయితే రెండున్నర వేల కోట్లు మాత్రమే కేటాయించారు. గత ప్రభుత్వాన్ని తిట్టడం, లోకేష్‌ని పొగడడం పనిగా పెట్టుకున్నారు. లోకేష్‌ని పోగిడే దానిపై పెట్టిన శ్రద్ధ.. బడ్జెట్‌పై పెడితే బాగుండేది. బడ్జెట్‌పై చర్చలో హామీల అమలు గురించి ఒత్తిడి తీసుకొస్తాం

### బడ్జెట్‌పై జరిగే చర్చల్లో పోరాటం చేస్తాం: ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

ఆడబిడ్డ నిధి గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు.. వైఎస్ జగన్ ఐఆర్ ప్రకటించడంతో ఉద్యోగులను హ్యాపీగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం సంవత్సరం అవుతున్న ఒక్క ఐఆర్ కూడా ప్రకటించలేదు. మెగా డీఎస్సీ అన్నారు. నోటిఫికేషన్ ఇవ్వలేదు. 5 లక్షల మంది కోచింగ్స్ తీసుకొంటున్నారు. నిరుద్యోగ భృతి గురించి కూడా ఎక్కడా మాట్లాడలేదు. ఫీజు రియంబర్స్‌మెంట్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బడ్జెట్‌పై జరిగే చర్చల్లో పోరాటం చేస్తాం.. వీసీలు 17 మందిని బలవంతంగా రాజీనామాలు చేయించారు. అన్ని ఆధారాలు బయట పెడతాం.. ఉన్నత విద్య మండలిలో తప్పులపై ఎంక్వయిరీ చేయిస్తాం.

### అంకెల గారడీ మాత్రమే: ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమేనని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మూడు లక్షల కోట్ల బడ్జెట్‌లో పేదలకు ఒరిగేదేమీ లేదు. లక్ష కోట్ల అప్పులు

## మాకు పోస్టులు ఇవ్వడం లేదు..
## బీజేపీ ఎమ్మెల్యేల అసంతృప్తి

**విజయవాడ :** ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని బీజేపీ శాసనసభా పక్షం అభిప్రాయపడింది. శుక్రవారం విజయవాడలో ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాసంలో బీజేపీ శాసన సభా పక్షం సమావేశమైంది. ఈ సందర్భంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సంకీర్ణంలో ఉన్నాం కాబట్టి సమస్యలను జాగ్రత్తగా డీల్ చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో బీజేపీ కార్యకర్తలకు న్యాయం జరగడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయని నేతలు తెలిపారు.

## సంపాదకీయం

# ధరాభారం.. మద్దతు దూరం

దేశానికి రైతే వెన్నెముక అంటూనే, ఆ వెన్నెముకను విరిచే విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నేటి వరకు రైతాంగ ప్రయోజనాలు కాపాడే వ్యవసాయ విధానాలను పాలక పార్టీలు, ప్రభుత్వాలు అమలు జరపకపోగా హరిస్తున్నాయి. పండించే పంటలకు న్యాయమైన ధర లభించకపోతే రైతుకు నష్టదాయకంగా మారి సేద్యమే సంక్షోభంలో పడుతున్నది. నేడు భారత రైతాంగం ఈ సమస్యనే ఎదుర్కొంటున్నారు. నెహ్రూ పాలనలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసే విధానాలు అమలు చేయని ఫలితంగా దేశంలో తీవ్ర ఆహార సంక్షోభం ఏర్పడింది. అవమానకరమైన పిఎల్ 480 ఒప్పందం ద్వారా అమెరికా నుండి పెద్దఎత్తున గోధుమలు దిగుమతి చేసుకున్నాం.ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచే విధంగా రైతాంగానికి మేలు రకమైన విత్తనాలు, పంటకు కావాల్సిన పెట్టుబడి, నాణ్యమైన ఎరువులు, మంచి ధర లభించే మార్కెట్ సౌకర్యం కల్పించి ఉంటే ఆహార సంక్షోభం వచ్చేది కాదు. మద్దతు ధరల నేపథ్యం భారత వ్యవసాయరంగాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవటానికి అనుగుణమైన విధానాలను అమెరికా అమలు జరిపింది. మొదట ముక్కిపోయిన గోధుమలను భారత దేశానికి ఎగుమతి చేసి సొమ్ము చేసుకుంది. తమ దేశ ఎరువుల రంగానికి భారత దేశాన్ని పెద్ద మార్కెట్‌గా మార్చే వ్యూహాత్మక విధానాలకు సిద్ధమైంది. అందుకు ఫోర్డు ఫౌండేషన్‌ను ఉపయోగించింది. 1959లో భారత దేశానికి వచ్చిన ఈ ఫౌండేషన్ నాట్లు వేయటానికి ముందే పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని భారత ప్రభుత్వానికి సూచించింది. దానికి అనుగుణంగానే వ్యవసాయ ధరల కమిషన్ ఏర్పాటు కోసం 1964లో ఎల్‌కె ఝా అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది. దాని సిఫార్సుల ఆధారంగా 1965లో వ్యవసాయ ధరల కమిషన్ (ఎపిసి) ఏర్పడింది.ఇది ప్రతి సంవత్సరం మద్దతు ధర, సేకరణ గురించి ప్రకటిస్తుంది. ఎసిపిని 1985లో వ్యవసాయ వ్యయ, ధరల కమిషన్‌గా కేంద్ర ప్రభుత్వం మార్చింది. ముందుగానే మద్దతు ధర ప్రకటించమని ఫోర్డు ఫౌండేషన్ చెబితే, పంటల దిగుబడి పెంచటానికి సస్యవిప్లవం ప్రకటించమని ప్రపంచబ్యాంకు భారత ప్రభుత్వానికి చెప్పింది. సస్యవిప్లవం పేరుతో అమెరికా కంపెనీల ఎరువుల, పురుగు మందుల వ్యాపారానికి భారత దేశాన్ని ముఖ్య కేంద్రం గా మార్చటమే ప్రపంచ బ్యాంకు ఎత్తుగడ. ప్రపంచ బ్యాంకు సూచనలకు అనుగుణంగా 1966లో దేశంలో సస్యవిప్లవాన్ని ప్రభుత్వం ప్రకటించింది. అమెరికా నుంచి హైబ్రీడ్ విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగు మందులు దేశంలోకి దిగుమతి అయ్యాయి. సస్యవిప్లవ ఫలితంగా రైతాంగానికి పంట ఖర్చులు పెరిగాయి. అందుకు తగ్గ ఆదాయం మాత్రం రైతాంగానికి లభించలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పంటలకు మద్దతు ధర అంశం ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా జరుగుతున్న చర్చ లో విధాన నిర్ణేతలు, పరిశోధకులు, ఆలోచనాపరులు ప్రభుత్వ పెట్టుబడులు లేదా ఇన్‌పుట్ సబ్సిడీల ద్వారా ఉత్పత్తి వ్యయానికి మద్దతు మార్గాలను సూచించారు. 1964లో ఎల్‌కె ఝా కమిషన్ సిఫార్సుల మేరకు రైతాంగానికి మద్దతు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం స్వీకరించింది. ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర విధానం ఒక నిర్దిష్ట పంట ఉత్పత్తి వ్యయాన్ని అంచనా వేయటానికి అనుసరించే విధానాలను వ్యవసాయ ఖర్చుల ధరల కమిషన్ (సిఎసిపి) ప్రచురించిన వార్షిక ధరల విధాన నివేదిక లో పేర్కొన్నారు. ఈ నివేదిక ప్రకారం సిఎసిపి భారత దేశంలో ప్రధాన పంటల సాగు ఖర్చును అధ్యయనం చేయటానికి 'సమగ్ర పథకాన్ని' 1971 నుండి అమలు చేసింది. ఈ పథకం ద్వారా మూడు సంవత్సరాల ఖర్చులను కలిపి పంటల ఉత్పత్తి ఖర్చును వ్యవసాయ ధరల కమిషన్ నిర్ణయిస్తుంది. ఈ విధానం రైతాంగ ప్రయోజనాలను దెబ్బ తీస్తుంది. రెండు సంవత్సరాల పంట ఖర్చులు తక్కువా ఉంటే, ఆ ఖర్చును మూడవ సంవత్సరం పంట ఖర్చులతో కలిపి నిర్ణయించటం వలన పంట ఖర్చు తక్కువగా నమోదు అవుతుంది. దాన్ని ఆధారం చేసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర తక్కువ ప్రకటిస్తుంది.అంతేకాకుండా పంటల ఉత్పత్తి ఖర్చును రాష్ట్రాల వారీగా సేకరించి దానిని దేశ సగటుగా నిర్ణయించటం జరుగుతున్నది. ఒక పంటకు సాగు ఖర్చులో రాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉంది. దీనివల్ల ఎక్కువ ఖర్చు ఉన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం రాష్ట్రాల వారీగా పంట ఖర్చును లెక్కించి ఆయా రాష్ట్రాలకు విడిగా మద్దతు ధరను ప్రకటిస్తే రైతాంగానికి ప్రయోజనంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అలా చేయకపోవటం రైతాంగ వ్యతిరేక విధానాలకు నిదర్శనం. ఒక పంటకు ఉత్పత్తి వ్యయం అనేది పంట కోసం పెట్టిన ఖర్చు, భూమి అద్దె, కుటుంబ శ్రమ, అప్పులకు వడ్డీ, మూలధనంపై వడ్డీ తదితరాలు లెక్కించి నిర్ణయించాలి. అది సమగ్రంగా ఖర్చుగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వాలు, వ్యవసాయ వ్యయ ధరల కమిషన్ ఆ విధంగా పంట వ్యయాన్ని లెక్కించటం లేదు. బ్యాంకులు ఇచ్చే పంట రుణం ప్రామాణికంగా తీసుకుని పంటకు మద్దతు ధరను ప్రకటిస్తున్నాయి. ఫలితంగా రైతాంగానికి సేద్యం గిట్టుబాటుకాక అప్పుల్లో కూరుకు పోతున్నారు. వివిధ కమిషన్ల సూచనలు: ఎంఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని జాతీయ రైతు కమిషన్ (ఎన్‌సిఎఫ్) కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) సగటు ఉత్పత్తి వ్యయంకంటే (పంట ఖర్చు, కౌలు ఖర్చు, కుటుంబ శ్రమ, అప్పులకు వడ్డీ మొదలైన ఖర్చులు) కనీసం 50% ఎక్కువగా ఉండాలని సిఫార్సు చేసింది. 1979 -80లో ఉత్పత్తి వ్యయం అంచనాలపై ప్రత్యేక నిపుణుల (యస్‌ఆర్ సేన్) కమిటీ, 1990లో ఏర్పాటు చేయబడిన పంటల ఉత్పత్తి వ్యయ పద్ధతి సమీక్ష కోసం నిపుణుల (సిహెచ్ హనుమంతరావు అధ్యక్షతన) కమిటీ, పంటల వ్యయం గురించి సిఎసిపి ఉపయోగించిన పద్ధతికి సంబంధించిన అనేక సమస్యలు లేవనెత్తాయి. సేన్, భాటియా (2004) కమిటీలు కూడా యాజమాన్యంలోని భూమి అద్దె విలువను కూడా ఉత్పత్తి వ్యయంలో లెక్కించబడుతుందని ఎత్తిచూపారు. భూయజమాని మూలధనంపై వడ్డీ ఖర్చు 10%గా అంచనా వేసింది. ఈ సిఫార్సులను ప్రభుత్వాలు, సిఎసిపి పరిగణనలోకి తీసుకోలేదు. 2014లో మోడీ నాయకత్వాన మొదటిసారి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడినప్పుడు 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పింది. ఇంతవరకు ఆచరణలో అమలు జరగకపోగా నేడు దాని ఊసే ఎత్తటం లేదు. రైతుల ఆదాయం పెరగకపోవటం పైన, మద్దతు ధరల పైన మోడీ ప్రభుత్వంపై వివిధ రూపాల్లో వ్యతిరేకత పెరుగుతూ ఉండటంతో, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పంట ఉత్పత్తి వ్యయంపై అదనంగా 50% పెంచి మద్దతు ధరను ప్రకటిస్తామని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడే మోడీ ప్రభుత్వ వంచన బయటపడింది. స్వామినాథన్ కమిషన్ చెప్పినట్లు అన్ని రకాల ఖర్చులను లెక్కించకుండా, ఒక్క పంట ఖర్చునే తీసుకుని దానిపై 50% పెంచి మద్దతు ధరను ప్రకటిస్తున్నది. 2024 -25 సంవత్సరానికి ఎకరా సేద్యపు పంట ఖర్చు 28 వేలుగా నిర్ధారించి, సగటు దిగుబడి 20 క్వింటాళ్లు నిర్ణయించి, క్వింటాల్ ఉత్పత్తి ఖర్చు రూ. 14 వందలు పేర్కొని దానిపై 50% పెంచి 2100 రూపాయలుగా ప్రకటించి దాన్ని 2300 రూపాయలకు పెచింది. పంట ఖర్చు, కౌలు ఖర్చు, కుటుంబ శ్రమ, అప్పుల వడ్డీలతో వాస్తవ వ్యయం రూ. 64 వేలు. క్వింటాల్ ఉత్పత్తి ఖర్చు రూ. 3200. దానిపై 50% కలిపితే 4,800 రూపాయలుగా మద్దతు ధర ప్రకటించాలి. దీన్ని గమనించినప్పుడు స్వామినాథన్ సిఫార్సులను మోడీ ప్రభుత్వం వక్రీకరించి విధానం తెలుస్తుంది. మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించటానికి నిరాకరిస్తున్నది. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, మద్దతు ధర 50% పెంచుతానని మోసపుచ్చుతూ వచ్చిన మోడీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాల ద్వారా మద్దతు ధరలకే మంగళం పాడి పంటల సేకరణ నుంచి తప్పుకుంటే, ఆ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ ఉద్యమం ఉవ్వెత్తున సాగటంతో, చట్టాలను ఉపసంహరించుకోక తప్పలేదు. స్వతంత్ర పాలన ప్రారంభం నుండి నేటి వరకు పాలక ప్రభుత్వాలన్నీ రైతాంగ వ్యతిరేక విధానాలనే అనుసరించాయి. రైతాంగ ప్రయోజనాలను హరించి, బడా వ్యాపారుల ప్రయోజనాలకు అనుకూలంగా పంటల మద్దతు ప్రకటిస్తున్నాయి. గిట్టుబాటు గాని ధరల వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయారు. నాలుగు లక్షల మంది రైతులు అప్పులు తీర్చే మార్గం కనపడక బలవన్మరణాల పాలయ్యారు. రైతాంగం, రైతు, రైతు కూలీ సంఘాలు పంటలకు న్యాయబద్ధమైన మద్దతు ధరలు ప్రకటించి, వాటికి చట్టబద్ధత కల్పించి, ప్రభుత్వమే కొనుగోళ్లు చేయాలనే డిమాండ్‌తో ఉద్యమాలు చేస్తున్నాయి. ఆ ఉద్యమాలను ఉధృతం చేసి మోడీ ప్రభుత్వం దిగి వచ్చేలా చేయాలి. అప్పుడే న్యాయమైన మద్దతు ధర లభిస్తుంది.

# తెలుగు భాషకు ఖండవల్లి సేవలు



తెలుగునాట తెలుగు భాష నేర్చు కోవడానికి అవకాశాలు మృగ్యమైన కాలంలో మాతృభాషపై మమకారం తో విద్యార్థులకు తెలుగు భాష నేర్చుకునే అవకాశం కల్పించడానికి ఆచార్య ఖండవల్లి లక్ష్మీ రంజనం చేసిన కృషి అనన్య సామాన్యం. సానుకూల దృక్పథంతో, అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలనా కాలంలో తెలుగు సాహి త్యానికి, చరిత్రకు ఖండవల్లి లక్ష్మీ రంజనం విశేష సేవలు అందించా రు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లో ఆచార్యుడిగా పనిచేసిన ఆయన విద్యార్థుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు భాషకు ప్రముఖ స్థానం లభించడం వెనుక ఆయన విశేష కృషి దాగి ఉంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రథమంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేద పాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని స్వయంగా బోధించారు. ఆంధ్ర రచయితల సంఘానికి 1957లో అధ్యక్షులై అనేక గ్రంథాలను ముద్రించారు. ఇంగ్లీషు, తెలుగు భాషలలో శర వేగంగా రాసేవారు. మద్రాసు మెయి ల్, దక్కన్ క్రానికల్, భారతి, కృష్ణా, స్రవంతి మొదలైన పత్రికలలో అనేకమైన వ్యాసాలు ప్రకటించారు. ఖండవల్లి లక్ష్మీరంజనం ( మార్చి 1, 1908 - జూన్ 18, 1986) సుప్రసిద్ధ సాహిత్యవేత్త, పరిశోధకులు. ఆయన తూర్పు గోదావరి జిల్లా పెదపూడి గ్రామంలోని మాతా మహులైన కోరాడ నరసింహులు ఇంటిలో మార్చి 1, 1908 న జన్మిం చారు. సూర్యనారాయణ, సీతమ్మ తల్లిదండ్రులు. తండ్రి ఉద్యోగ రీత్యా వరంగల్లుకు రావడంతో ఆయన మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యలు మట్టెవాడలో, హనుమ కొండ లోను పూర్తయ్యాయి. తరు వాత ఉన్నత విద్యకై హైదరాబాదు చేరుకుని 1924లో నిజాం కళాశాల లో బీఏ సంస్కృతం చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. 1928లో నిజాం కళాశాలలో తెలుగు, సంస్కృతం, ప్రాచీన భారత చరిత్రలలో బి.ఎ. పట్టా పొందారు. తరువాత సిటీ కళాశాలలో అధ్యా పకులుగా చేరి 1936లో తెలుగు, సంస్కృతాలలో ఎం.ఎ. పరీక్షలో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వ ప్రథము లుగా ఉత్తీర్ణులయ్యారు. ఖండవల్లి 1936 నుంచే సాహిత్యసేవ ప్రారం భించారు. 'తెలుగుదుక్కి' శీర్షికతో వ్యాసాలు ప్రచురించారు. త్రివేణి లాంటి ఆంగ్ల పత్రికల్లో ఆధునిక కవిత్వం గురించి అనేక వ్యాసాలు రాశారు. 1936లో ఎంఏ (తెలుగు సంస్కృ తం)లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు లెక్చరర్ గా చేరారు. రాయ ప్రోలు సుబ్బారావు పదవీ విరమణ చేశాక ఆచార్య (ప్రొఫెసర్) పీఠాన్ని అధిష్టించారు. ఖండవల్లికి విద్యార్థి దశ నుంచే ఆదిరాజు వీరభద్రరావు లాంటి పరిశోధకులతో, గోలకొండ పత్రికా సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి లాంటి ప్రజా సాహిత్య సేవకులతో, లోకనంది నారాయణ లాంటి సాహిత్య పోషకులతో పరిచయం ఏర్పడింది. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి, తరువాత 1946లో ఆ శాఖకు అధ్యక్షులై, 1964లో పదవీ విరమణ చేశారు. ఆయన కృషి కారణంగా తెలంగాణలో 1956 నుంచి ప్రాచ్య భాషాధ్యయనంలో డిగ్రీ తరగతులు (బీఓఎల్) మొదల య్యాయి. 1957 నుంచి ఓరియం టల్ కళాశాలలు సాయంకాలం పూట పనిచేసేలా ప్రారంభ మయ్యాయి. ఇంగ్లీషు భాషా పరిచయం లేని పేదసాదా విద్యార్థు లు ఈ కళాశాలల్లో చదివి, ఎంఏ తెలుగు, సంస్కృతం పట్టాలు పొంది కళాశాలల ఉపన్యాసకులు కాగలిగారు. 1966లో తెలుగు మాధ్యమంలో సాయం డిగ్రీ కళాశాలను స్థాపించారు. 1960లో హైదరాబాదులో వేద పాఠశాలను ప్రారంభించి, తాను కూడా తరగ తులు తీసుకునేవారు. ఉస్మానియా లో ఆయన కాలంలో తెలుగు శాఖ బాగా అభివృద్ధి చెంది, తెలుగు ఎం.ఎ. చదివే విద్యార్థుల సంఖ్య పెరిగి, 1952 నుండి తెలుగులో పి.హెచ్.డి. పట్టాలకు పరిశోధన ప్రారంభమైంది. ఆయన రాసిన పుస్తకాల్లో ఆంధ్రుల చరిత్ర%-% సంస్కృతి, ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము, తెనుగుదుక్కి, లక్ష్మీరంజనం వ్యాసావళి, ఆంధ్రదేశ చరిత్ర భూగోళ సర్వస్వము మూడు సంపుటాలు, కాసె సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్రము, శ్రీనాథుని హర విలాసము (పరిష్కరణ గ్రంథాలు) ప్రసిద్ధాలు. ఆయన ఆంధ్ర మహా భారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగు శాఖ పక్షాన ప్రకటించారు. వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారం భించి బాల బాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు. కొమర్రాజు లక్ష్మణరావు... విజ్ఞాన సర్వస్వం ముద్రించడంలో ఖండవ ల్లి విశిష్టమైన కృషిచేశారు. ఆయన 'ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము' అనే చక్కని రచన చేశారు. సోదరు డు ఖండవల్లి బాలేందు శేఖరంతో కలసి తెలుగులోను, ఇంగ్లీషులోను రచించిన 'ఆంధ్రుల చరిత్ర – సంస్కృతి' అమూల్యమైన గ్రంథం. హైదరాబాద్ లోని శ్రీకృష్ణదేవరాయ గాంధ్ర భాషా నిలయం కార్యదర్శిగా రెండేళ్లపాటు పనిచేశారు. పుస్తకాల సేకరణ, చందాల కోసం తెలంగాణ అంతటా పర్యటించారు. వర్ధంతు లు, జయంతులు ఎన్నో జరిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ సభ్యులు గా పనిచేసి దాని విస్తరణకు విశేష కృషి చేశారు. 'నిజాం రాష్ట్ర గ్రంథాలయ సంఘం' కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులుగా 1964లో విశ్రాంతి తీసుకున్నాక, మరో 22 సంవత్సరాలు సాహిత్య సేవ చేసి, 1986, జూన్ 18న హైదరాబాద్‌లో మరణించారు. ఆయన స్థాపించిన ఆంధ్ర ప్రాచ్య కళాశాల ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రభుత్వ ప్రాచ్య కళాశాలగా అభివృద్ధి చెందింది. ఖండవల్లి శత జయంతి, కళాశాల స్వర్ణోత్సవాలు 2008లో హైదరాబాదులో ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను ప్రచురించారు.

# వరదాయకుడు లక్ష్మీనరసింహుడు

తెలంగాణలోని ప్రముఖ ఆలయాలలో ఒకటైన, ఉమ్మడి నల్లగొండజిల్లా ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రము సమీపములో ఎత్తయిన గుట్టపై ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయములో మార్చి 1నుండి మార్చి 11వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఋష్యశృంగ మహర్షి, శాంతల పుత్రుడు యాదమహర్షి చిన్నతనం నుంచే హరి భక్తుడు. ఆంజనేయస్వామి సలహాపై ప్రస్తుతం యాదగిరిగా పిలవబడుతున్న ప్రదేశంలో చాలా కాలం తపస్సు చేశారు. అప్పుడు ఒక రాక్షసుడు ఆహార అన్వేషణలో అటుగావచ్చి నిశ్చల తపస్సులో వున్న ఈ ఋషిని చూసి తినబోయాడు. ఆ విషయం తపస్సులోవున్న ఋషికి తెలియలేదు గానీ, ఆయన ఎవరి గురించైతే తపస్సు చేస్తున్నాడో ఆ శ్రీ హరి ఆయుధం అయిన సుదర్శన చక్రం వచ్చి ఆ రాక్షసుని సంహరించింది. అది చూసిన ఋషి ఆ సుదర్శన చక్రాన్ని పలు విధాల ప్రార్థించి, భక్తులకు ఏవిధమైన బాధలూ కలుగకుండా దుష్ట సంహారం చేస్తూ అక్కడే వుండిపొమ్మని కోరగా ఆ సుదర్శనము అనతికాలము లోనే అక్కడ వెలయ బోవుచున్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ శిఖరాన షట్కోణాకారాన వెలసి స్వామి దర్శనానికి వచ్చు భక్తులను సదా కాపాడుతూ వుంటానని వరమిచ్చి అంతర్ధానం అయినట్లు కథనం. యాద మహర్షి తన తపస్సుని కొనసాగించగా, ఆయన తపస్సుకి మెచ్చి నరసింహస్వామి ప్రత్యక్షమై, యాద మహర్షి కోరిక మీద అక్కడ లక్ష్మీ నరసింహస్వామి గా వెలిశాడు. ఆ ఋషి కోరిక మీదే ఆ కొండ యాదగిరిగా ఋషి పేరుమీద ప్రసిద్ధికెక్కింది. ఆ ఋషి తపస్సు చేసింది, స్వామి ప్రత్యక్షమైంది కొండక్రిందవున్న పాత లక్ష్మీ నరసింహస్వామి గుడి దగ్గర అని అంటారు. యాద మహర్షి కోరిక మీదే ఆంజనేయస్వామి యాదగిరిలో క్షేత్రపాలకుడుగా వున్నాడు. ప్రహ్లాదుని రక్షించటానికి, అహోబిలంలో నరసింహస్వామి స్తంభాన్ని చీల్చుకుని వచ్చి హిరణ్యకశిపుని సంహరించిన తర్వాత ఆ భీకర రూపాన్ని శాంత పరచటం ఎవరికీ సాధ్యం కాలేదట. అప్పుడు దేవతలంతా లక్ష్మీదేవిని ప్రార్థిస్తే ఆమె ప్రత్యక్షమై స్వామిని శాంతింప చేసిందట. అప్పుడు ప్రహ్లాదుడు స్వామిని అక్కడే ప్రసన్న రూపంలో కొలువై వుండమని కోరాడట. అయితే స్వామి అతి భీకర రూపంలో దర్శనమిచ్చిన ఆ ప్రదేశంలో శాంత రూపంతో కొలువై వుండటం లోక విరుద్ధమని అక్కడికి సమీపంలో వున్న యాదగిరిలో లక్ష్మీ నరసింహస్వామి గా లోక కళ్యాణార్థం కొలువు తీరుతానని బయల్దేరారు, లక్ష్మీ సమేతుడై కొండపై గల గుహలో వెలిశారు. ఆయనవెంట ప్రహ్లాదుడూ, సకల దేవతలూ వచ్చి



ఆయనతోపాటు ఇక్కడ కొలువుతీరి స్వామిని సేవిస్తూ వచ్చారట. రాక్షస సంహారంచేసి లోక కళ్యాణం చేశారని సంతోషంతో స్వామివారి కాళ్ళని బ్రహ్మదేవుడు ఆకాశ గంగతో కడిగాడట. ఆ ఆకాశ గంగ లోయలలోంచి పారి విష్ణు పుష్కరిణిలోకి చేరింది. ఈ పుష్కరిణికి కూడా చాలా ప్రాముఖ్యం వుంది. ఇందులో స్నానంచేసి స్వామిని సేవించినవారికి సకల కోరికలూ తీరుతాయి. ఇక్కడ పితృకార్యాలు చేస్తే పితృ దేవతలు తరిస్తారు. చాలామంది భక్తులు ఆరోగ్యం, గ్రహపీడా నివారణ, వగైరా కోరికలతో కొన్నాళ్ళపాటు ఇక్కడ వుండి విష్ణు పుష్కరిణిలో స్నానం చేసి స్వామిని సేవిస్తారు. అంతేగాక ఇప్పటికీ రోజూ రాత్రుళ్ళు ఆ చుట్టుప్రక్కల కొండలమీద తపస్సు చేసుకుంటున్న ఋషులు విష్ణు పుష్కరిణిలో స్నానంచేసి స్వామిని అర్చిస్తారట. దానికి నిదర్శనంగా వారు వచ్చేటప్పుడు మృదంగ ధ్వనులు వస్తాయట. పాదాల గుర్తులు కొందరు చూశారుట. వారు స్వామిని అర్చించిన గంధ పుష్పాదులు కూడా నిదర్శనమం టారు. మెట్ల మార్గాన వెళ్తే దోవలో శివాలయం కనబడుతుం ది. ఇక్కడ శివుడు లక్ష్మీ నరసింహస్వామి కన్నా ముందు స్వయంభూగా వెలిశాడు. ఇంకో విశేషం .. ఈ మెట్లు ఎక్కి స్వామిని సేవించినవారి కీళ్ళ నొప్పులు తగ్గుతాయని భక్తుల విశ్వాసం యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ ముఖద్వారం యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం నల్గొండ జిల్లాలొ ప్రముఖ మైన దివ్య క్షేత్రం: యాదగిరి గుట్టకు సంబందించిన కథకు మూలం వాల్మీకి రామాయణంలో వున్నది. విభాండక ఋషి కుమారుడు ఋష్యశృంగుడు. అతని కుమారుడు హాద ఋషి, అతనినే హాదర్షి అని కూడ అంటారు. అతను నరసింహ స్వామి భక్తుడు. అతనికి స్వామివారిని ప్రత్యక్షంగా చూడాలని కోరిక పుట్టింది. ఆంజనేయస్వామి సలహా మేరకు తపస్సు చేయగా స్వామి ప్రత్యక్షమవుతాడు. ఆ ఉగ్ర నరసింహ మూర్తిని చూడలేక శాంత స్వరూపంతో కనిపించమని యాదర్షి కోరగా స్వామి వారు కరుణించి లక్ష్మి సమేతుడై దర్శన మిచ్చి "ఏంకావాలో కోరుకో" మంటే యాదర్షి స్వామి వారికి "శాంత మూర్తి రూపంలోనె కొలువై కొండపై ఉండి పొమ్మని కోరాడు. ఆవిధంగా లక్ష్మి నరసింహ స్వామి కొండపై అలా కొలువై ఉండి పోయాడు.కొన్నాళ్ళకు స్వామివారిని వేర్వేరు రూపాల్లో చూడాలనిపించి యాదర్షి మరలా తపస్సు చేశాడు. అతని కోరిక మేరకు స్వామి వారు జ్వాలా, యోగా, నంద, గండబేరుండ, నారసింహ రూపాల్లో దర్శనమిచ్చాడు. అందుకే ఈ క్షేత్రాన్ని పంచ నారసింహ క్షేత్రం అంటారు. ఆ ఋషి కోరిక మీదే ఆ కొండ యాదగిరిగా ఋషి పేరుమీద ప్రసిద్ధికెక్కింది. బ్రహ్మోత్సవాలు తొలిరోజు ఈ నెల 1న విశ్వక్సేన ఆరాధనతో ఆరంభమై అలంకార అవతార సేవలతో కొనసాగి మార్చి 11న చక్రస్నానం, మహాపూర్ణాహుతితో ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా 1న ఉదయం 10 గంటలకు విశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనం, రక్షాబంధనం, సాయంత్రం మృత్సాంగ్రహణం, అంకురారోహణ పర్వాలు నిర్వహిస్తారు. 2 ఉదయం 8 గంటలకు అగ్ని ప్రతిష్ట, 11 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం 6:30 గంటలకు భేరీ పూజ, హవనం, దేవతాహ్వానం నిర్వహిస్తారు. 3న ఉదయం తొమ్మిది గంటలకు మత్స అవతార అలంకార సేవ, వేద పారాయణం, రాత్రి 7 గంటలకు శేష వాహన సేవ, 4న ఉదయం 9 గంటలకు వటపత్ర శాయి అలంకార సేవ , రాత్రి 7 గంటలకు హంస వాహన సేవ, 5 ఉదయం 9 గంటలకు శ్రీకృష్ణలంకార సేవ, రాత్రి 7 గంటలకు పొన్నవాహన సేవ, 6న ఉదయం 9 గంటలకు గోవర్ధన గిరి దారి అలంకార సేవ, రాత్రి 7 గంటలకు సింహ వాహన సేవ, 7న ఉదయం 9 గంటలకు జగన్మోహిని అలంకార సేవ, రాత్రి 7 గంటలకు అశ్వవాహన సేవ, తదుపరి శ్రీ స్వామి వారి ఎదుర్కోలు ఉత్సవం నిర్వహిస్తారు. 8న ఉదయం 9 గంటలకు శ్రీరామ అలంకార హనుమంత వాహనం సేవ , రాత్రి 8 గంటలకు గజవాహన సేవ, శ్రీ స్వామి అమ్మవార్ల తిరు కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. 9వ తేదీన ఉదయం 9 గంటలకు మహా విష్ణు అలంకారం, గరుడోత్సవము, రాత్రి 8 గంటలకు దివ్యవిమాన రథోత్సవం, 10వ తేదీన ఉదయం 10.30 గంటలకు మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, సాయంత్రం 7 గంటలకు శ్రీ పుష్పయాగం, దేవతో ద్వాసన, 11వ తేదీన ఉదయం 10 గంటలకు శ్రీ స్వామివారికి అష్టోత్తర శతకటాభిషేకం, రాత్రి 9 గంటలకు శ్రీ స్వామివారి శృంగార డోలోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి. దేవస్థానం ఈఓ భాస్కర్ రావు నేతృత్వంలో అధికారులు, అర్చకులు, సిబ్బంది వివిధ శాఖల అధికారుల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు.

# రెండు పూట్ల ఆన్లైన్ ఫొటోస్ రద్దు చేయాలి. వ్యకాసం.



పోడూరు /పెనుగొండ, ఫిబ్రవరి 28,ప్రజాజ్యోతి న్యూస్.ఉపాధి హామీ పనుల్లో రెండు పూటలా ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేసారు.పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలం దేవ గ్రామంలో శుక్రవారం మంచినీటి చెరువు లో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘంనుండి జక్కం శెట్టి సత్యనారాయణ, మండల కార్యదర్శి షేక్ పాదుషా,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్నిడి వెంకటేశ్వరరావుల బృందం పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ఆన్లైన్ ఫోటో విధానం కూలీలకు చాలా ఇబ్బందిగా ఉందని, పే స్లిప్పులు లేకపోవడం వేతనం ఎంత పడిందో తెలియడంలేదన్నారు.

బ్యాంకుల కంటే పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వేతనం అందించే ఏర్పాటు చేయాలనికూలీలు కోరారు. ఫిబ్రవరి నెలలోనే ఎండలుమండిపోతున్నాయని 10:30 కల్లా పని పూర్తి చేసీ మస్టర్ వేసే విధానం చేపట్టాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి హామీలో వేతనం పెంచి పనిదినాలు పెంచాలన్నారు గురువారం పని పూర్తయిన తర్వాత అస్వస్థకు గురై చనిపోయిన పిల్లి లక్ష్మీ కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ. 500000 ఎక్స్ గ్రేసియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు కూలీలకుఉపాధితో పాటు గ్రామ మౌలిక సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని దీనికి నిధులు మరింత పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మామిడి శెట్టి శ్రీదేవి,పి లలిత విల్సన్, రాంబాబు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నతస్థానం





-చదువుతోనే ఏదైనా సాధించవచ్చు
-వీడ్కోలు సమావేశంలో ఎంఈవోలు చెన్నయ్య, ప్రమీల.

**బద్వేల్ ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతిన్యూస్)** ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని బద్వేలు ఎంఈఓ లు ఎన్.చెన్నయ్య, డి.ప్రమీల లు పేర్కొన్నారు. శుక్రవారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎంఈఓ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, చదువుతోనే ఏదైనా సాధించవచ్చని, మనిషి మనుగడకు చదువు సంస్కారం ఎంతో అవసరమని సూచించారు. కొద్ది రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని విద్యార్థులు చదవడం, రాయడం పై దృష్టి పెట్టాలన్నారు. ఒక సైనికుడికి ఆయుధం ఎంత అవసరమో ప్రతి విద్యార్థికి పరీక్షల కొరకు అభ్యా సన అనేది అంతే అవసరం అని, అభ్యా సన ద్వారానే ఆయుధం అనే జ్ఞానం, శక్తిని సంపాదిస్తారని, అభ్యాసన ద్వారానే మానసిక దృఢత్వం ఆత్మవిశ్వాసం పెరుగుతుంద న్నారు. తద్వారానే విజయం సునాయసమవుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.పెంచలయ్యమాట్లాడుతూ ప్రతి



విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొవాలని, అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన, తపన ఉండాలన్నారు. చదివింది చదవాల్సింది మాత్రమే గుర్తుకు రావాలని, అర్థం కాని అంశాలను గురువులతో లేదా తన తోటి మిత్రులతో అడిగి తెలుసుకొని అర్థమయ్యేంత వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా తన ముందున్న లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. స్టాఫ్ సెక్రటరీ, తెలుగు ఉపాధ్యాయులు మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఈ సమయంలో విద్యార్థులకి అత్యంత విలువైన సమయం అని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠ్యంశాలను ప్రణాళిక ప్రకారంగా తయారు చేసుకొని చదువే లక్ష్యంగా పూర్తి సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. విద్యార్థుల అభ్యా సన ఎంత బలంగా ఉంటే అంత ఎక్కువ ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అభ్యాసన వలన ఆత్మవిశ్వాసం అమాంతం పెరిగి పరీక్ష రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన్నారు. నేటి కాలంలో అవసరానికి మించి వాడుతున్న పరికరం మొబైల్ ఫోన్ అని, ఇది సమయాన్ని వృధా చేయడమే కాకుండా, చదువుపై ఏకాగ్రత లేకుండా చేస్తుందని, మెదడుపై, కంటి చూపుపై ప్రభావాన్ని చూపిస్తుందన్నారు. ప్రస్తుతం పరీక్షల వరకు పక్కన పెట్టకపోతే సంవత్సరం మొత్తం కష్టపడ్డ శ్రమ వృధానే అవుతుందన్నారు. కాబట్టి విద్యార్థులందరూ కష్టపడి ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టేకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణయ్య, ఉపాధ్యాయులు టి.వి.సుబ్బారావు, పి.సుబ్బరాయుడు, ఎస్.వరలక్ష్మి, ఎస్.గౌస్ బాషా, వై.రామ మోహన్, డి.ఇందిర, ఎం.నరేష్, పి.సుబ్రహ్మణ్యం, ఆర్.వెంకటసుబ్బయ్య పి.చక్రపాణి, రమణారెడ్డి, మెర్సీ పాల్, హరిప్రియ, మనోరమ, విద్యా కమిటీ చైర్మన్ రాజేశ్వరి

# రేషన్ సరుకులు సక్రమంగా ఇవ్వాలి..

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలోని పలు ఎం డి యు ఆపరేటర్ లు రేషన్ సరుకులు డెలివరీ చేసే సమయంలో సరుకుల ధర కంటే ఎక్కువ ధర వసూలు చేస్తున్నారని,రేషన్ సరుకులు ఇవ్వడంలేదని ఫిర్యాదులు అందుతున్నాయని ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్ నాగంజనేయులు పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం తూర్పుగోదావరి జిల్లాలోని ఎం డి యు ఆపరేటర్ లతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంలో నాగంజనేయులు సమావేశములో మాట్లాడుతూ ఆపరేటర్ లు రేషన్ సరుకులు డెలివరీ సమయములో రేషన్ సరుకుల ధర కంటే ఎక్కువ ధర వసూలు చేయుట నిలిపివేయాలని, మీ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు ఇవ్వాలని కోరారు. ప్రతి రైస్ కార్డు దారుకు రేషన్ సరుకు అందించాలని, రేషన్ సరుకులు డెలివరీ సమయంలో ఆపరేటర్ లు విధిగా వేయింగ్ మెషిన్ తూకం వేసి ఇవ్వాలని, తూకం విషయం లో ఎటువంటి అవకతవకలు లేకుండా రేషన్ సరుకులు సరఫరా చేయలని నిబంధనలను



అతిక్రమించిన ఎండి యు ఆపరేటర్ లపై తీవ్రమైన క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఐ వి ఆర్ ఎస్ సర్వే ద్వారా ఫిర్యాదులు అందిన ఎం డి యు ఆపరేటర్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వారి వివరణ ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్లు, ఇతర సిబ్బంది , ఎం డి యు ఆపరేటర్ ల ప్రెసిడెంట్, ఆపరేటర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ సైన్స్ డే

**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి. రిపోర్టర్.. వీరబాబు** నేషనల్ సైన్స్ డే సందర్భంగా మినర్వా ప్రాంగణంలో నిర్వహించిన సైన్స్ డే ఘనంగా జరిగింది. ముందుగా సివి రామన్ చిత్రపటానికి చైర్మన్ ముత్యాల మురళీ కృష్ణ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్.బి చౌదరి, మినర్వా ఫౌండర్ డివిఎస్ రాజు రమేష్, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్టులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్నాడు. ఆయన ఈ పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన ఈ రోజును నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటారని తెలియజేశారు. పిల్లలు తయారుచేసిన వాటిలో జెసిబి పనితీరు, కాలుష్య నివారణకు చర్యలు , చంద్రయాన్,బాటిల్ రాకెట్ , అందరిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు రాణి, ధర్మ తేజ, మట్టపర్తి శ్రీ లక్ష్మణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు ఉపాధ్యాయులు విజయకుమార్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ



**బద్వేల్ ,ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశం పల్లె ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయులు మాదనవిజయ కుమార్ విద్యాసామాగ్రి పంపిణీ చేశారు.శుక్రవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయని,విద్యార్థులందరూ ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలన్నారు.క్రమశిక్షణ తో కూడిన విద్య తోనే భవిష్యత్తు లో ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు. బాగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకు రావాలన్నారు.ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు విజయ కుమార్ ను తోటి ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు కృత్షతలు తెలియజేశారు.

## అధ్యయనం చేద్దాం- సమాజాన్ని మార్చుదాం.

రాజ్యం- విప్లవం పుస్తకావిష్కరణ



**బద్వేల్ ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతిన్యూస్)** 2025 ఫిబ్రవరి 28వ తేది నాడు ప్రపంచవ్యాప్తంగా రెడ్ బుక్స్ డే కార్యక్రమం సందర్భంగా సిపిఎం కార్యాలయంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అధ్యయనం చేద్దాం- సమాజాన్ని మార్చుదాం అని పుస్తకాల అధ్యయనం చేసే కార్యక్రమంలో భాగంగా వి.ఐ లెనిన్ రచించిన రాజ్యం- విప్లవం అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీను మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు కమ్యూనిజమును చూసి భయపడడం ప్రారంభమైందని,కమ్యూనిస్టు వ్యతిరేకతకు కాలం చెల్లిందని తెలిపారు.అంతర్జాతీయంగా వామపక్షాల శక్తి రోజు రోజుకు పెరుగుతున్నదని,1848 ఫిబ్రవరి 21న మొదటిసారి కమ్యూనిస్టు ప్రణాళిక విడుదలైన సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా 2020 నుండి ప్రతి సంవత్సరం రెడ్ బుక్స్ డే నిర్వహించడం జరుగుతున్నదని,ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం సిపిఎం ఆధ్వర్యంలో ఒక పుస్తకాన్ని ఎంపిక చేసుకొని ప్రాచుర్యం కల్పించడం అధ్యయనం చేయడం జరుగుతున్నదని అందులో భాగంగానే కామ్రేడ్ వి.ఐ రచించిన రాజ్యం- విప్లవం అనే పుస్తకాన్ని అధ్యయనం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముడియం చిన్ని, షేక్ మస్తాన్ షరీఫ్, సగిలి రాయప్ప,చెప్పలి సుబ్బరాయుడు, పసుపుల మోక్షమ్మ, గంప అనంతమ్మ, షేక్ కైరున్ బీ, శాఖ కార్యదర్శులు మూరా ప్రసాద్, ఊటుకూరు బాలమ్మ, షేక్ మస్తాన్ బీ, ప్రభలవీడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారులు ఇండ్ల పట్టాలపై నిర్దిష్ట హామీ ఇవ్వకపోతే 48 గంటల దీక్షకు పూనుకుంటాం...

సిపిఐ ఏరియా సహాయకార్యదర్శి పిడుగు మస్తాన్.



**బద్వేల్ ఫిబ్రవరి 28 (ప్రజాజ్యోతిన్యూస్)** గోపవరం మండలం పి.పి కుంట వద్ద నివసిస్తున్న పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని మౌలిక సౌకర్యాలు కల్పించాలని రెవిన్యూ అధికారుల కవ్వింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిలువు నీడలేని పేదలు సంవత్సరం పైబడి ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా ఇక్కడ చిన్నపాటి గుడిసెలు రూములు వేసుకొని జీవనం సాగిస్తుంటే అలాంటివారికి గత ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని కనీసం ఈ ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందని ఆశించినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ఏడు రోజులుగా ఒక పూట భోజనం చేయకుండా దీక్షలకు పూనుకుంటే అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని దీక్షా శిబిరాల దగ్గరికి వచ్చి హామీ ఇవ్వకపోతే ఈ దీక్షలను కార్యాలయం దగ్గరికి మార్చి 48 గంటల దీక్షలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ కన్వీనర్ పీ.వీ రమణ. మండల కార్యదర్శి పెంచలయ్య. మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ. శాఖా కార్యదర్శి వెంకటయ్య. సహాయ కార్యదర్శి ఓబులేసు. కమిటీ సభ్యులు గురయ్య. ఓబులమ్మ. లక్ష్మమ్మ .రమాదేవి. తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం వర్గీకరణ తీర్పు మాదిగ అమరవీరులకు అంకితం..

నేడే మాదిగ అమరవీరుల సంస్మరణ సభలు..

అన్ని గ్రామాలలో సభలు విజయవంతం చెయ్యాలి..

ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ..

**టీ నర్సాపురం, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** సుప్రీం కోర్ట్ ఇచ్చిన వర్గీకరణ అమలు తీర్పు అమరవీరులైన మాదిగ సోదరులకు అంకితం అని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, రాష్ట్ర నాయకులు మరియు పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ విస్సంపల్లి సిద్ధూ మాదిగ పేర్కొన్నారు. టీ నర్సాపురం మండలం మక్కినవారిగూడెంలో ఎమ్మార్పీఎస్ , అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం దిరిసినపు విజయ్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి రాష్ట్ర నేత విస్సంపల్లి సిద్దు మాదిగ మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులను స్మరిస్తూ వారికి నివాళు లర్పించాలని వారి త్యాగం వృధా కానీయమని తెలిపారు. ఆగస్టు ఒకటి సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు మాదిగ అమరవీరులకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు.ఫిబ్రవరి 22న అనంతపురంలో జరిగిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో మార్చి 1న మాదిగ అమరవీరుల



నివాళి కార్యక్రమం జరపాలని ఆదేశించినట్లు సిద్దు మాదిగ తెలిపారు. ఆ మేరకు ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మార్చి ఒకటో తేదీన మాదిగ అమరవీరులకు గ్రామ గ్రామాన నివాళులర్పించాలని, అదే సందర్భంలో గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ, జిల్లా పరిధిలో మాదిగ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ సంస్మరణ సభలు జరపాలని సిద్ధూ మాదిగ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాంబాబు, ఆనంద్, కాంతారావు, దిలీపు, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి అవసరాలకు ఆటకం లేకుండా చర్యలు...

**జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలు..**

**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలో త్రాగు నీటి అవసరాలకు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. విజయానంద్ అమరావతి నుంచీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కి స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జెసి ఎస్ చిన్న రాముడు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఎజెండా అంశాలుగా పింఛన్ల పంపిణి , తాగునీటి సరఫరా వేసవి కార్యాచరణ ప్రణాళిక , ప్రజా రవాణా ,నిత్యావసర సరుకుల పంపిణీ, రియల్ టైమ్ గవర్నెన్స్ , ప్రజా సమస్యల పరిష్కార చర్యలు తదితర అంశాల ఆధారంగా సానుకూల ప్రజా అవగాహన , ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 ఎం ఎస్ ఎం ఈ పార్కులు, ప్రభుత్వ కేటాయింపు భూమి నుండి ఫీడర్ స్థాయి సోలారైజేషన్ పథకం , ఎం ఎస్ ఎం ఈ సర్వేలపై విజయానంద్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించి ఆర్ డబ్ల్యు ఎస్, మునిసిపల్ శాఖలు కార్యాచరణ ప్రణాళిక అమలు చెయ్యాలని ఆదేశించారు. రానున్న 4 నెలలు ఎట్టి పరిస్థితుల్లోనూ త్రాగునీరు సరఫరా విధానం పై ఇబ్బందులు తలెత్తకుండా



సమగ్ర నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఆర్టీసీ ద్వారా ప్రజలకి అందచేస్తున్న సేవలు పై ప్రతి డిపో పరిధిలో ప్రయాణికుల నుంచి అభిప్రాయ సేకరణ ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా ఫిర్యాదుల నేపథ్యంలో రానున్న రోజుల్లో వాటిని అధిగమించేలా చొరవ చూపాలని సూచించారు. పౌర సరఫరాల ద్వారా దీపం గ్యాస్ సిలిండర్ డెలివరి కోసం నగదు డిమాండ్ పై గ్యాస్ ఏజెన్సీస్ లతో , నిత్యావసర సరుకుల సరఫరా ఎమ్ డి యూ పంపిణి చేసే క్రమంలో ఫిర్యాదుల నేపధ్యంలో ఆయా ఏజెన్సీస్ , అసోసియేషన్ లతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్మెస్ఎమ్ఈ సర్వే పై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో సంబంధిత శాఖా అధికారులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన ఏఎస్ఐ ఆడారికి ఘన సన్మానం

**అనకాపల్లి, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో నిరంతరం విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన ఎస్.బి ఏ.ఎస్.ఐ ఆడారి వెంకట సన్యాసిరావు కి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు, ఘన సన్మానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ఆడారి వెంకట సన్యాసిరావు ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ, ఆడారి వెంకట సన్యాసిరావు సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని, క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతోపాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని ప్రశంసించారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ సుమారు 35 సంవత్సరాలు వివిధ హెూదాల్లో విధులు నిర్వహించి, పోలీసు శాఖకు విశేష సేవలు అందించారని ఎస్పీ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైనప్పుడు పోలీస్



శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, జఏ.ఓ ఎ.రామ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యరావు, రమేష్, రామకృష్ణరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# హెూమ్ కంపోస్టింగ్ విధానంపై అవగాహన కల్పించాలి..

మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి..

పారిశుద్ధ్యకార్మికులకు దిశ నిర్దేశం..

పురపాలక సంఘ పరిధిలో అన్ని వార్డుల్లో కమిషనర్ పర్యటన..

**బాపట్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల లో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాధ రెడ్డి శుక్రవారం తెల్లవారుజాము నుండి విస్తృతంగా పర్యటించారు. జి. బి. సి.రోడ్డు, సి. బి.జడ్ చర్చి వద్ద పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. వార్డుల లో కార్మికులు చేస్తున్న పనులు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తడి చెత్త పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలను వేరు చేసిన తర్వాత మాత్రమే యజమానుల నుండి చెత్తను సేకరించాలని చెప్పారు. హెూమ్ కంపోస్టింగ్ విధానం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.హెూమ్ కంపోస్టింగ్ ద్వారా కలిగే లాభాలను వివరంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం పై ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛందంగా ప్లాస్టిక్ ను నిషేధించడానికి కృషి చేయాలి అన్నారు. గుడ్డ సంచులను ఉపయోగించేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వేదాంతం వారి వీధి బెస్తపాలెం వద్ద ఏర్పడిన లీకుని పరిశీలించిన ఆయన వెంటనే లీకును సరిచేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. సూర్యలంక రోడ్ లోని అన్న క్యాంటీన్ పరిశీలించి,క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ



క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడూ శుభ్రంగా ఉంచాలన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరును ప్రజలకు అందించాలన్నారు. వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసరావు, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## సన్ రైజ్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు



**ఆమదాలవలస, ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో గల సన్ రైజ్ స్కూల్ ల్లో శు క్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భారతదేశ భౌతిక శాస్త్రవేత్త సర్ సి వి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ను పురస్కరించుకొని ప్రతి ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఆనవసయితీగా వస్తోందని పాఠశాల ప్రిన్సిపాల్ కళాధర్,పూర్ణిమ తెలిపారు. విద్యార్థుల్లో సర్వతో ముఖాభివృద్ధి పొందేందుకు ఇటువంటి కార్యక్రమాలు చాలా బాగా ఉపయోగపడతాయని వారు అన్నారు. విద్యార్థులు పాఠశాలలో వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారని తెలిపారు.ఈ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి సనపల సాయికుమార్ తయారుచేసిన జెసిబి నమూనా ముఖ్యంగా పలువురిని ఆకట్టుకుందని అన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి, ఆలోచన విధానం, కృత్యాధార ప్రయోగాలు పెంపొందించడమే తమ లక్ష్యం అని అన్నారు. విద్యార్థి సాయికుమార్ ను ఆయన తండ్రి సన్యాసిరావు, తల్లి ధనలక్ష్మి, వారి కుటుంబ సభ్యులు అనుష్క, గ్రామస్తులు కొనియాడారు.ఉపాధ్యాయుల పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు.

## ఇంటింటికీ త్రాగునీరు అందించే దిశగా చర్యలు

జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రతీ ఇంటికి త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇంటింటికీ మంచి నీటి కొళాయిలు కార్యక్రమంలో భాగంగా పొందూరు మండలం రాపాక గ్రామంలో చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ ఇంటికి నాగావళి నది నీటిని పైప్ లైన్ల ద్వారా అందించే బృహత్కరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ మేరకు శరవేగంగా త్రాగునీటి పైప్ లైన్ల పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు ఖండా శ్రీనివాసరావు ,జనసేన నాయకులు జామాన అప్పలనాయుడు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## క్లోరో స్కోప్ తో క్లోరిన్ శాతం పరీక్షించిన మునిసిపల్ కమీషనర్.



**బద్వేల్ ఫిబ్రవరి.28 (ప్రజాజ్యోతిన్యూస్ )** మున్సిపాలిటీ పరిధిలోని మహబూబ్ నగర్ వీధి లో బ్రహ్మ సాగర్ నుండి బద్వేల్ కు సరఫరా చేయు త్రాగు నీటి సరఫరా పరిశీలన లో భాగంగా కమీషనర్ క్లోరిన్ టెస్టు చేసి పలు సూచనలు చేశారు. పురపాలక సంఘం వారు అందించే నీరు సర్ఫెజ్ వాటర్ మరియు పూర్తిగా ప్రొటెక్టెడ్ వాటర్ అని ఇందులో మినరల్స్ కూడా క్యాన్ వాటర్ కంటే అధికంగా వుంటాయని కమిషనర్ తెలిపారు. అన్నీ రకాల జాగ్రతలు తీసుకొని పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందిస్తున్నామని ఈ నీటిని వృధాగాకుండ త్రాగడానికి వంటలకు ఉపయోగించు కోవాలన్నారు.
నీరు సరఫరా చేయి సిబ్బంది నిత్యం తిరుగుతూ కుళాయిల దగ్గర పైప్ జాయింట్ల దగ్గర నీరు లీకేజీ జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు కూడా అవగాహన కల్పించి నీరు వృధా కాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్. మరియు నీటి సరఫరా చేయు సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందితో సమీక్ష చేస్తున్న ప్రత్యేక అధికారి మరియు ఎంపీడీవో.



**పాతపట్నం ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్** సచివాలయ సిబ్బంది తమకు నిర్దేశించిన సర్వేలన్నిటిని త్వరతగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ మంచు కరుణాకర్ రావు ఆదేశించారు. పాతపట్నం మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఆయన మూడు సచివాలయాల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశించిన సర్వేలన్నిటినీ ప్రతి ఒక్క సిబ్బంది కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలని, సర్వే చేసేటప్పుడు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని చెప్పారు . సర్వేలన్నిటినీ ఒక వారంలోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కి ఎవరైతే సర్వే చేయడం లేదో,వారి మీద రిపోర్టు రాయడం జరుగుతుందని చెప్పారు.ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ హాజరును ఉదయం వచ్చేటప్పుడు, మళ్లీ తిరిగి వెళ్ళిపోయేటప్పుడు తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఈ సమీక్షలో ఎంపీడీవో చంద్రకుమారి, ఎలక్ట్రికల్ ఏఈ మరియు పంచాయతీ ఈవో వరప్రసాద్ మరియు పాతపట్నం టౌన్ లో గల మూడు సచివాలయాలు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

**ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి**

**ఎమ్మెల్యే సుజనా చౌదరి**




**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అందరం సమిష్టిగా మరింత కృషి చేయాలని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. శుక్రవారం సూర్యారావుపేటలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పలువురు పురందేశ్వరి, సుజనా చౌదరి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలన జరుగుతుందన్నారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలన అందిస్తూ సమస్యలపై స్పందించడం బిజెపి విధానం అన్నారు. గతంలో స్కాముల ప్రభుత్వాలు చూసామని మోడీ నేతృత్వంలో సంక్షేమ పథకాల స్కీముల ప్రభుత్వాన్ని చూస్తున్నామన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజాహిత బడ్జెట్ అని కొనియాడారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే 52% శాతం ఓట్లు బిజెపి వస్తాయని అనేక సర్వేలు తెలుపుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో బిజెపిలో మరిన్ని చేరికలు కొనసాగుతాయని పురందేశ్వరి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి కార్యకర్తలే వెన్నెముకని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి బిజెపిలో చేరిన డాక్టర్ దుర్గా శ్రీలక్ష్మి, డాక్టర్ పవన్ దంపతులను అభినందించారు. పశ్చిమ లో అత్యధిక మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనేకమంది బిజెపిలో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని వారందరిని బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రోత్సహించాలన్నారు. మనకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఓటర్ల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే సుజనా బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారథి,బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ,మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బిజెపి రాష్ట్ర మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, 20సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ , కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేంద్ర రాఘవ, బిజెపి నేతలు నూతలపాటి బాల కోటేశ్వరరావు, పీయూష్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాలి





**ఎడ్ల పూటీ లాగుడు పోటీలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు**

**సంగమేశ్వర స్వామిను దర్శించుకున్న ఎంపి కేశినేని, ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్, వెనిగండ్లరాము**

**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** నందిగామ మండలం : ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు సంతోషంగా పండుగులు జరుపుకుంటున్నారు. గ్రామాల్లో మిగిలిన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడాలి. ఇందుకోసం కూటమి ప్రభుత్వం అండగా వుంటుందని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలోని సంగమేశ్వర స్వామి తిరునాళ్ల సందర్భంగా ఆలయ మైదానంలో ఏర్పాటు చేసిన ఎడ్ల పూటీ లాగుడు పోటీల ప్రారంభోత్సవానికి ఎంపి కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేలు శ్రీరాం రాజగోపాల్ , వెనిగండ్ల రాము, టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ తో కలిసి హాజరైయ్యారు. ముందుగా వీరంతా సంగమేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం శ్రీ కూడలి సంగమేశ్వర స్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పూటీ లాగుడు పోటీలను ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షుడు తో కలిసి కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. ఎడ్ల పూటీ లాగు పోటీలను ఆసక్తిగా తిలకించటమే కాకుండా బరి మొత్తం తిరిగి భక్తులకు అభివాదం చేస్తూ ఉత్సహపర్చారు. అలాగే ఎంపి కేశినేని శివనాథ్ బాణా కర్ర చేత బట్టి, ఎమ్మెల్యే రాజ గోపాల్ తాతయ్య, జిల్లా అధ్యక్షుడు చర్నాకోలు పట్టుకొని ఎడ్ల బండి ఎక్కి సందడి చేశారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ వందల ఏళ్ల చరిత్ర కలిగిన సంగమేశ్వర స్వామిని దర్శించుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆ భగవంతుడి ఆశీస్సుల వల్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ప్రజల సంతోష స్థాయిలు పెంచేందుకు ఎన్డీయే కూటమి కృషి చేస్తుందన్నారు. జీవి రెడ్డి తమ పార్టీలోని వ్యక్తేనని పార్టీ విడి బయటకు వెళ్లలేదని ఓ ప్రశ్నకు సమాధానంగా బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు అధికార ప్రతినిధి కొటారు సత్యనారాయణ ప్రసాద్ , నందిగామ మండల పార్టీ ప్రెసిడెంట్ వీరంకి వీరస్వామి, నందిగామ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు,, నందిగామ మండల ఎక్స్ ఎంపీపీ మన్నె కళావతి, తెలుగు యువత మండల అధ్యక్షుడు మన్నేపల్లి వినయ్, దా ములూరు గ్రామ సర్పంచ్ గాజుల రామారావు, సంగమేశ్వర గుడి చైర్మన్ గింజపల్లి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు మువ్వా వీరయ్య, నాయకులు చార్ల తులసీరావు, సిద్దు శివ, చెరుకూరు హైమారావు, కొత్తపల్లి బ్రహ్మం, వెంకట నరసయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కోవెలమూడి వెంకటేశ్వరరావు లతోపాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైదలా పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గణపతి సదాశివమ్ కు ఘనంగా వీడ్కోలు.



**పాతపట్నం ఫిబ్రవరి 28,ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండలం బైదలపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు గణపతి సదాశివం పదవీ విరమణ కార్యక్రమాన్ని సహచర వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించి అయన సేవలను కొనియాడారు,డాక్టర్ సదాశివం 1995 లో పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా పర్లాకిమిడి దగ్గరలో ఉన్న సేరంగో క్రిస్టియన్ కళ్ళ ఆసుపత్రిలో పేదప్రజలకు వైద్య సేవలు అందించారు అనంతరం 2003 లో పాతపట్నం మండలం బైదలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్టు వైద్యునిగాబాధ్యతలు చేపట్టి 2005 లో రెగ్యులర్ వైద్యునిగా సేవలు అందించి మరల బైదలాపురం వచ్చి 11 సంవత్సరాలు ఉత్తమ డాక్టర్ అవార్డులను,అందుకున్నారు ఒక సంవత్సరంలో 129 ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు, మరో సంవత్సరంలో139 ఆపరేషన్ చేసి శ్రీకాకుళం జిల్లాలో బైదలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాష్ట్ర స్థాయి లో మంచి గుర్తింపును తీసుకువచ్చారని ఆయన ఎంతో మంది వైద్యులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ 24 గంటలు వైద్య సేవలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల మన్నలను,ప్రభుత్వ అధికారుల ప్రశంసలను,గ్రామస్తుల అభిమానాన్ని పొంది బైదలాపురం పీహెచ్సీ కి గుర్తింపు తీసుకు వచ్చిన ఆయన ఈరోజు పదవి విరమణ చేయడం మాకు బాధాకరంగా ఉందని ఆస్పత్రి సిబ్బంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ బాల మురళి కృష్ణ, ఎస్ వి డి వై కె శ్రీనివాసరావు,సర్పంచ్ నల్లి జగదీశ్వర్ రావు,వైస్ సర్పంచ్ గణపతి మధుబాబు,డాక్టర్లు కృష్ణారావు,జి షణ్ముఖరావు,సిమ్మన్నాయి నాయుడు, జి వేణుగోపాలరావు, జి భారతి,చాపర హాస్పటల్ డాక్టర్,ఎం పావని,హేమంత్ లక్ష్మి, మెలియాపుట్టి అలేఖ్య,గంగువాడ డాక్టర్ శివకుమార్, పూర్ణిమ,హాస్పిటల్ సిబ్బంది, బైదిలాపురం హాస్పిటల్ స్టాప్ ఎం ఎల్ హెచ్ పి,ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,సదాశివ కుటుంబ సభ్యులు, కోరసవాడ,కాగువాడ గ్రామ పెద్దలు ఎం తాతయ్య మాస్టర్,ఎం కృష్ణ రావు,ఎం రామారావు,ఎం గణపతి రావు, వెంకట రమణ, ఆ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజ్యోతి పాఠశాలలో ఘనంగా నిర్వహించిన సైన్స్ డే, పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుక..





**పాతపట్నం ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న స్థానిక అమరజ్యోతి పాఠశాలలో శుక్రవారం నాడు అనగా 28/02/25 ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం, ఆలాగే పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సోమేశ్వరరావు సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాలను అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ సైన్స్ ప్రాజెక్ట్ లను ప్రారంభించారుఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూసైన్స్.. మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందేనని. నేటి ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేం. ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది.. నడిపిస్తున్నది.. సైన్స్ మాత్రమేనన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇదంతా ఎందుకంటే భౌతికశాస్త్రంలో సర్ సీవీ రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా.. ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. ఇదే రోజున సైన్స్ డే నిర్వహించుకోవడానికి గల ప్రధాన కారణం ఏంటంటే.. భారత వైజ్ఞానిక యోధుడు సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారు. అందుకు గుర్తుగా.. రామన్ సేవలను స్మరించుకుంటూ జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడానికి ప్రాథమిక లక్ష్యం దేశంలోని విద్యార్థులకు సైన్స్ రంగం పట్ల ఆసక్తి కలిగేలా చేయడం.. కొత్త ప్రయోగాల వైపు వాళ్లను ప్రేరేపించడం. అంతేకాదు వారిని సైన్స్ వైపు ఆకర్షించడం, వైజ్ఞానిక విజయాలపై అవగాహన కల్పించడం కూడా. ఒక ప్రధాన మైన కారణమని అన్నారు. విద్యార్థులు వివిధ మోడల్స్ తో కూడిన సైన్ ప్రాజెక్ట్ లను ప్రదర్శించి ప్రాజెక్టు కు సంబంధించి విద్యార్థులు అందరికీ అర్థమే విధంగా వివరణ ఇచ్చారు అనంతరం పదవ తరగతి విద్యార్థుల కొరకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు, విద్యార్థులచే పలు సంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, కేరింతలతో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో 9,10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయలు,ఉపాధ్యయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మన జీవితమే ఓ సైన్స్

### మండల విద్యాశాఖాధికారి తిరుమలరావు..



**పాతపట్నం ఫిబ్రవరి 1%శ్రీ%28, ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల పాతపట్నం లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు ను సర్ సీవీ రామన్ చిత్ర పటానికి పుష్పాలంకరణ, దీపారాధన తో ప్రిన్సిపాల్ రత్నకుమారి ఆరంభించారు ఈ వేడుకలు కు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్. ఈ.ఓ 2 తిరుమలరావు మాట్లాడుతూ సర్ సి వి రామన్ యొక్క ఆవిష్కరణ లు, సైన్స్ దినోత్సవం యొక్క ఆవశ్యకతను, సైన్స్ జీవితం లో ఒక భాగం కాదు సైన్స్ యే జీవితం అని విద్యార్ధులు కు వివరించారు..ప్రిన్సిపాల్ రత్నకుమారి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి సైన్స్ పైన అమితమైన ఇష్టం కలిగి ఉండాలి అని మన భవిష్యత్ అంత శాస్త్రీయ ఆవిష్కరణ లా పైన ఆధారపడి ఉంది అని కావున విద్యార్ధులు అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి.సూర్యం సైన్స్ ఉపాధ్యాయులు అప్పల రాజు, సురేష్, చిన్నబాబు, దేవి, రమ్య మరియు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విక్టరీ లో విజ్ఞానదాయకంగా సైన్స్ దినోత్సవం..





**పాతపట్నం ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్** సర్ సి.వి.రామన్ పుట్టిన రోజుని పురస్కరించుకుని స్థానిక విక్టరీ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం విజ్ఞానదాయకంగ జరిగింది.ముందుగా సీవి రామన్ చిత్రపటానికి డైరెక్టర్లు అప్పారావు టి.తారాకేశ్వరరావు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, విద్యార్థులు తయారు చేసుకు వచ్చిన వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడానికి ప్రాథమిక లక్ష్యం దేశంలోని విద్యార్థులకు సైన్స్ రంగం పట్ల ఆసక్తి కలిగేలా చేయడం.. కొత్త ప్రయోగాల వైపు వాళ్లను ప్రేరేపించడం. అంతేకాదు వారిని సైన్స్ వైపు ఆకర్షించడం, వైజ్ఞానిక విజయాలపై అవగాహన కల్పించడానికి ప్రధాన కారణమని అన్నారు..అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన అనేక సైన్స్ మోడల్స్ చూపరులను విశేషంగా ఆకర్షించి, ఆలోచింపజేశాయి. తల్లిదండ్రులు ఈ ప్రదర్శనలు తిలకించి తమ పిల్లల లోని నైపుణ్యాలకు మురిసిపోయారు.ఇటువంటి ప్రదర్శనలు పిల్లలలోని నైపుణ్యాలను వెలికి తీసి,కొత్త ఆవిష్కరణలకు తోడ్పడతాయని, ప్రిన్సిపాల్ శంకరనారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులను సత్కరించారు.ఇందులో ఉపాద్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు..

**ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు..**



**ఏలూరు, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నూతన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం, మార్చి 1 నుండి ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారికి భారీ జరిమానాలు విధించనున్నారు అని ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు పేర్కొన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్, ప్రమాదకరంగా వాహనం నడిపించడం, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, సీట్ బెల్ట్ లేకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు గణనీయమైన జరిమానాలు విధిస్తారని తెలిపారు. మొత్తంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించకుంటే భారీ మొత్తంలో జరిమానా చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు. ముఖ్యంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5000 వేలు, హెల్మెట్ లేకుండా ఉంటే 1000, ట్రిపుల్ రైడింగ్కు 1000, ప్రమాదకరమైన డ్రైవింగ్కు మొదటి నేరానికి 1500, రెండో నేరానికి 10,000 రూపాయలు జరిమానా విధించనున్నారు. ఈ కొత్త చట్టం అమలుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, వాహనానికి సంబంధిత ధృవపత్రాలు కలిగి ఉండడం వంటి నిబంధనలను తప్పకుండా పాటించడం అవసరం. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ నూతన నిబంధనలు ప్రజల భద్రత కోసం తీసుకున్న చర్యలుగా భావించాలి అని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు తెలిపారు.

# అభివృద్ధి కాంక్షించే నిర్మాణాత్మకమైన బడ్జెట్..

అన్నదాతల అభివృద్ధికి..
వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనం..
ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు పెద్ద పేట..
సూపర్ సిక్స్ హామీల అమలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది..
బాపట్ల ఏమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు..





**బాపట్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** నిర్మాణాత్మకమైన అభివృద్ధిని కాంక్షించే విధంగా ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత తొలి బడ్జెట్ జన రంజకంగా ఉందని కొనియాడారు. ప్రజల ఆలోచనలు,ఆకాంక్షలు ఈ బడ్జెట్ లో అద్భుతంగా ఆవిష్కృతం అయ్యాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని నరేంద్ర వర్మ పేర్కొన్నారు.అన్నదాతల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని అన్నారు.తల్లికి వందనం పథకం ద్వారా అమ్మకు అగ్ర తాంబూలం ఇచ్చారని నరేంద్ర వర్మ పేర్కొన్నారు.రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేలా శజలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారని వెల్లడించారు.బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్, అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు.మత్స్యకారుల జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు వేట విరామ సమయంలో వారికి అందించే జీవన భృతిని పదివేల నుండి 20 వేల రూపాయలకు పెంచటం సంతోషకరమని నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల నియోజకవర్గంలోని తీర ప్రాంత గ్రామాల మత్స్యకారులకు ఈ పథకం ఎంతో అండగా ఉంటుందని పేర్కొన్నారు.అన్ని వర్గాలకు,అన్ని రంగాలకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ ద్వారా అనుకూలమైన స్పందన వస్తుందని నరేంద్ర వర్మ చెప్పారు. బాపట్ల జిల్లా కేంద్రంలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన హర్షణీయమని అన్నారు.ఉద్యాన పంటలకు ఊతమిచ్చేలా ప్రభుత్వం ఈ బడ్జెట్ లో రూపకల్పన చేసిందని చెప్పారు.సూపర్ సిక్స్ హామీల అమలుకు ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని నరేంద్ర వర్మ అన్నారు.బడ్జెట్ కేటాయింపుల ద్వారా అన్ని వర్గాల్లో కూటమి ప్రభుత్వానికి ఆదరణ లభిస్తుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు చేసే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని నరేంద్ర వర్మ తెలిపారు.ప్రజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను అమలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,మంత్రులకు బాపట్ల నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

# భూముల రీ సర్వే వేగవంతంగా చేయాలి..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలు..
రమణయ్య పాలెం లో రీ సర్వే పనులను పరిశీలించిన కలెక్టర్..
ఎంపికచేసిన ప్రాంతాల్లో పారదర్శకంగా భూముల రీ సర్వే..
అధికారులను ఆదేశించిన కలెక్టర్..





**బాపట్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో భూముల రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశారు. శుక్రవారం పర్చూరు మండలం రమణాయ పాలెంలో భూములరీ సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు క్రింద భూముల రీ సర్వే చేయడానికి ఎంపిక చేయబడిన గ్రామాల్లో సర్వే కార్యక్రమాలు పారదర్శ%శీ%గా చేపట్టాలని ఆయన అన్నారు. గ్రామాల్లో భూములకు సంబంధించి రీ సర్వే చేపట్టే ముందు రైతులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో రైతులందరికీ రీ సర్వే జరిగే విషయాన్ని పూర్తి స్థాయిలో తెలియ జేయాలన్నారు. రీసర్వే విషయ%శీ% గురించి రైతులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు టామ్ టామ్ ల ద్వారా రీ సర్వే గురించి తెలియ జేయా లన్నారు.రమణాయపాలెం గ్రామంలో రీ సర్వే పనులు మార్చి 13 నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచనలు జారీ చేశారు. రమణాయ పాలెం గ్రామంలో 5వేల120మంది రైతులు ఉన్నారని వారికి సంబంధించి 6వేల227 ఎకరాలు భూములు రీ సర్వే చేయడం జరుగు తుందని ఆయన తెలిపారు. బాపట్ల- పర్చూరు ఆర్ అండ్ బి రహదారిలో 13వ కిలోమీటర్ వద్ద రోడ్డు మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.రమణాయపాలెం గ్రామంలో పొగాకు రైతులు తాము పండించిన పొగాకుకు సరైన గిట్టుబాటు ధర లేదని పొగా కొనుగోలు చేయడానికి ఎవరు కూడా ముందుకు రావడంలేదని గత సంవత్సరం 12వేల రూపాయలుధర ఉంటే ఈ సంవత్సరం 4 వేల రూపాయలు మాత్రమే ధర పలుకుతు%శీ%దనని పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా రైతులు కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఐటిసి ప్రతినిధులతో మాట్లాడి పొగాకు కొనుగోలు చేయడానికి తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అలాగే రమణాయపాలెం గ్రామంలో రైతులకు రుణాలు ఇవ్వడంలో ఏపీజీబీ బ్యాంక్ నిర్లక్ష్యం వస్తుందని సేవలు కూడా సక్రంగా లేవని జాతీయ బ్యాంకును రమణాయ పాలెం గ్రామంలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా తహసీల్దార్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం మున్సిపల్ మల్టీ పర్పజ్ హైస్కూలు
# 1968-1969 సం"12వ తరగతి పూర్వ విద్యార్థుల 5వ ఆత్మీయ కలయిక..

**శ్రీకాకుళం ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్..** ఏరా ఎలాగున్నావురా?.. ఎన్నాళ్లయిందో నిన్ను చూసి. ఇంట్లో అందరూ బాగున్నారా?అంటూ ఒకప్పటి బాల్య స్నేహితులు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ద్వారా కలుసుకున్నారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 76 ఏళ్లు పూర్తి చేసుకునే తరుణం ఆసన్నమవుతున్న సమయంలో ఒక్కసారిగా కలుసుకోవడంతో అందరూ బాలలుగా మారి ఆనందోత్సాహాలతో తమ అమూల్యమైన సమయాన్ని కొద్ది గంటల పాటు గడిపారు. కరచాలనాలు, కౌగిలింతలతో తమ కలయికను పూర్తి కానివ్వక చిన్నప్పటి అనుభవాలను నెమరు వేసుకుంటూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు. ఎన్నో భావోద్వేగాల మధ్య తమకు దొరికిన ఆ కొద్ది మధుర క్షణాలను ఆనందంగా గడిపారు. ఏదో తెలియని ఆనందం, వింత అనుభూతుల మధ్య వారంతా కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలక రింపులతో మురిసిపోయారు..శ్రీకాకుళం పట్టణానికి చెందిన మున్సిపల్ మల్టీ పర్పజ్ హైస్కూలు 1968- 1969 సం 12 వ తరగతి పూర్వ విద్యార్థులుశుక్రవారం టౌన్ హాల్ దగ్గర ఉన్న శ్రీ కళ్యాణమండపం హాల్ లోసమావేశం అయ్యారు.సుమారు 46 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆప్యాయ పలకరింపులతో సరదాగా గడిపారు. కుటుంబ సభ్యులను ఒకరినొకరు పరిచయాలు చేసుకున్నారు. అనంతరం పాఠశాలలో తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు.అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేసి అనంతరం తమ జ్ఞాపకాలను, అనుభవాలను కుటుంబ సభ్యుల పరిచయాలతో తమకున్న కాలాన్ని గడిపారు.





## పాతపట్నంలో ఘనంగా నిర్వహించిన టైలర్స్ డే దినోత్సవం...



**పాతపట్నం ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి న్యూస్.** ఏటా ఫిబ్రవరి 28న కుట్టుమిషన్ సృష్టికర్త విలియమ్ ఎలియాస్ హొవే జయంతిని ప్రపంచ దర్జీల దినోత్సవం (టైలర్స్ డే) గా జరుపుకుంటున్నారు. దర్జీ చేతి పనిని, వస్త్ర పరిశ్రమలో వారిని గౌరవిస్తూ ఈ రోజును జరుపుకుంటారు. ఈ సందర్భంగా స్థానిక ఆల్ ఆంధ్ర రోడ్ జంక్షన్ వద్ద పాతపట్నం మండలం శ్రీ సాయి దుర్గ టైలర్స్ యూనియన్ అధ్యక్షులు కొంచాడ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఒకప్పుడు ప్రతీ పండగకు ముఖ్యంగా సంక్రాంతి, ఉగాది, వినాయక చవితి, దీపావళి, క్రిస్మస్, రంజాన్, బక్రీద్ తదితర పండగలకు, పలు పర్వదినాలకు, కుటుంబాల్లో వివిధ శుభకార్యాలకు ఇంటిల్లిపాదీ కొత్త వస్త్రాలు తెచ్చుకుని కుట్టించుకునేవారు. ఆయా పండుగలకు నెల ముందు నుంచే టైలర్లకు పని ఎక్కువగా ఉండేది. భోజనం చేసే తీరిక కూడా లేకుండా పనిచేసేవారు. ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా మారిపోయాయి. దుస్తులు కుట్టించుకునేవారే కరవయ్యారు. మార్కెట్లో రెడీమేడ్ దుస్తుల దుకాణాలు విపరీతంగా పెరిగిపోయాయి. రోజుకొక ఫ్యాషన్తో దుస్తులను ఫ్యాక్టరీల్లో తయారుచేసి మార్కెట్లోకి దించుతున్నారు. దీంతో ఆ దుకాణాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఎక్కువ మంది అప్పటికప్పుడు ఆ దుకాణాలకు వెళ్లి తమకు కావలసిన దుస్తులను కొనుగోలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో టైలర్లు పనులు లేక ఆ వృత్తిని వదిలేసి బతుకు జీవుడా అంటూ ప్రత్యామ్నాయ వృత్తులు వెతుక్కుని జీవనం సాగిస్తున్నారని ఈ ప్రభుత్వం మా టైలర్ ల జీవనం పై అధ్యానం చేసి ప్రభుత్వం టైలర్స్ ను గుర్తించి చేనేత కార్మికుల వల్లే ప్రత్యేక పెన్షన్ ఇప్పించాలని, టైలర్లకు ప్రత్యేక ప్రభుత్వ సబ్సిడీలు కల్పించాలని, ప్రత్యేక ఆరోగ్య సురక్ష పథకం ఇప్పించాలని కోరారు అనంతరం టైలర్స్ జెండా ఎగరవేసి టైలర్స్ డే జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గుప్త టైలర్, నల నాగేశ్వరరావు టైలర్, నల్ల భద్రయ్య టైలర్ సూర్య టైలర్, పోలుబోతు గురుమూర్తి, పోలుబోతు లక్ష్మణ అలంకార టైలర్, పసర రమణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువుగా శివపార్వతుల కళ్యాణం

- శివనామ స్మరణతో మారుమ్రోగిన ప్రాంగణం
- అధిక సంఖ్యలో పోటెత్తిన భక్తులు





**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గేదెలవానిపేట జంక్షన్ లో వెలసివున్న శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు, శివమాల గురు స్వామి రఘు బొంకుపల్లి దుర్గా శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శివరాత్రి అర్ధరాత్రి ఒంటిగంట నుంచి శివరాత్రి రోజు సాయంత్రం పార్వతీ పరమేశ్వరులు కళ్యాణ్ మహొూత్సవం , రుద్రాభిషేకం , లింగోద్భవం కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివమాల దీక్ష తీసుకున్న శివమాల స్వాములు గురుస్వాములు ,అధిక సంఖ్యలో భక్తులు మహాశివుని దర్శనం చేసుకున్నారు. శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. జలుమూరు మండలంలో వెలసియున్న శ్రీ మొఖలింగేశ్వరుని దర్శనాన్ని చేసుకుంటూ శ్రీ మొఖ లింగేశ్వర ఆవరణలో వంశధార నది ప్రాంగణంలో గురుస్వామి అయినా బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో మాల విరమణ జరిపారు. శివనామ భక్తులు జగ్గు నాయుడు స్వామి, సనపల రాజు స్వామి జగపతి స్వామి రావేల రావణయ్య స్వామి కుంచు జనార్ధన స్వామి రమేష్ స్వామి గణేష్ స్వామి సాయి స్వామి శ్రీకాంత్ స్వామి వాష్ స్వామి ధనుంజయ స్వామి ధర్మేంద్రస్వామి వీరితోపాటు సుమారుగా 50 మంది వరకు శివ స్వాములు దీక్ష విరమించారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతాం : పంచాయతీ కార్యదర్శి వై కిషోర్ బాబు.

**పెనుగొండ ఫిబ్రవరి 2 8 ప్రజాజ్యోతి న్యూస్ :** పెనుగొండ మండలంలోని సిద్ధాంతం గ్రామాన్ని పూర్తిస్థాయి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని పంచాయతీ కార్యదర్శి వై కిషోర్ బాబు అన్నారు. తడి చెత్త పొడి చెత్త, పారిశుభ్యం నిర్వహణపై గ్రామ ప్రజలకు గడిచిన శనివారం అవగాహన కల్పిస్తున్న సందర్భంగా ప్రజా జ్యోతి విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వై కిషోర్ బాబు మాట్లాడుతూ తడి చెత్తను పొడి చెత్తను ఇంటి దగ్గరకు పంచాయతీ గ్రీన్ వెహికల్స్ వచ్చినప్పుడు వాటిల్లో వేరువేరుగా వేసేలా ప్రజలకు అవగాహన కల్పించామని తద్వారా ఆ చెత్త నుండి సంపద సృష్టించడానికి వీలు కుదురుతుందని అన్నారు.ప్రజలు ఆరోగ్యం నిమిత్తం, గ్రామంలో ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్నామని దానికి సర్పంచ్ చింతపల్లి గనిరాజు(చంటి ) సహకారం కూడా పూర్తిస్థాయిలో అందించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు.అలాగే గ్రామ ప్రజలు కూడా పంచాయతీ వారికి సహకరించి తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా వేయడంతో పాటు ఎక్కడపడితే అక్కడ చెత్తను రోడ్లపై వేయకుండా ఉండాలని, అలాగే ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి కుంటలు నిలవ లేకుండా చూసుకుని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలి..

డిఆర్సి సమావేశంలో కలెక్టర్ వెంకట మురళి..
ఉద్యానవన సాగు పై నూరు శాతం లక్ష్యాలు..
బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం..



**బాపట్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్) :** ప్రభుత్వం నిర్దేశించిన అంశాలలో పురోగతి లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డి ఆర్ సి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంపుపై నూరు శాతం లక్ష్యాలు చేరుకుని బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. 50వేల 965 ఎకరాలలో ఉద్యాన పంటల సాగు జరుగుతుందన్నారు. 46 వేల మంది రైతులు 15 రకాల ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారన్నారు. బాపట్ల జిల్లాలో అదనంగా 237 ఎకరాలలో సాగు విస్తీర్ణం పెంచాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఆ లక్ష్యాలను చేరుకోవడంతో బాపట్ల జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. 7,700 మంది మిర్చి రైతులకు మిర్చి పంటలపై అవగాహన కల్పించి, ముందస్తు జాగ్రత్త చర్యలపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. రైతులను చైతన్య పర్చాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలన్నీ 5 స్టార్ ర్యాంకులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 1,430 పాఠశాలలు ఉండగా 18 అంశాలలో పరిమితులను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. విద్యాబోధనతోపాటు మౌలిక సదుపాయ కల్పనలో అన్ని పాఠశాలకు 5 స్టార్ ర్యాంకింగ్ ఉండాలన్నారు. నాలుగు స్టార్ ల ర్యాంకింగ్ పొందిన పాఠశాలలు జిల్లాలో 150 ఉన్నాయన్నారు. మిగిలినవి ఆ స్థాయిలోకి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. అపార్ ఐడి నమోదులో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 14వ స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థుల నమోదు వేగంగా పెంచాలన్నారు.మాతృ మరణాల నివారణకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 2024 సంవత్సరంలో 43.14 శాతం మాతృ మరణాలు జిల్లాలో నమోదు కాగా, శిశు మరణాలు 4.31 శాతం నమోదు అయ్యాయన్నారు. మాతృ, శిశు మరణాల నివారణపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డెంగ్యూ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ కేసులు నమోదు కాగానే తక్షణమే ఆ ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో నడిచే వైద్యశాలల్లో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వైద్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. కుష్టు వ్యాధి సర్వేలో 14.55 లక్షల మందిని పరిశీలించగా 12 కేసులు నమోదయాయ్యన్నారు. వారికి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఎన్ సి డి సి సర్వే వేగంగా చేయాలన్నారు. 643 హెల్త్ పింఛన్ల విచారణ పూర్తి కాగా 340 మందికి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చామని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. దివ్యాంగుల పింఛన్ పొందేవారు 24,000 మంది ఉండగా, 16 వేల మంది పింఛన్లను విచారించి ధ్రువీకరించామన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం ప్రజలకు అందేలా వైద్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించడమే ప్రామాణికమని ఆయన వివరించారు.

సమావేశంలో సి పి ఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపివివిపి కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మ, పరిశ్రమల శాఖ జీఎం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో.. వైభవంగా ప్రారంభ మైన బెక్టాగన్-2025 ఉత్సవాలు..



**బాపట్ల, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్ లో విలక్షణ సాంకేతిక విద్యా కేంద్రంగా వినుతి కెక్కిన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో బెక్టాగన్-2025 అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్ర, శనివారాల్లో 65 కి పైగా సాంకేతిక,సాంస్కృతిక సాహిత్య మరియు క్రీడావిభాగాలలో వివిధ పోటీలను జాతీయస్థాయిలో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా శుక్రవారం జరిగిన వివిధ విభాగాలకు సంబంధించి అనేక పోటీలలో 1200 మందికి పైగా వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.శుక్రవారం ఉదయం జరిగిన బెక్టాగన్-2025 ప్రారంభోత్సవ సభలో ఎం. ప్రసన్న బృందం ప్రార్థన గీతాన్ని ఆలపించారు. కుమారి మేఘన భరతనాట్యం ఆహుతులను అలరించింది.ముఖ్యఅతిథి గా మోటుపల్లి ప్రసన్నకుమార్, శైలజ వడ్లమూడి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కార్యదర్శి మానం నాగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శి దొడ్డపనేని వెంకయ్య చౌదరి పాల్గొని జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నజీర్ షేక్ మాట్లాడుతూ వివిధ కళాశాల నుండి ఉత్సాహంతో వివిధ పోటీల్లో పాల్గొనటానికి వచ్చిన సాంకేతిక విద్యార్థులందరికీ తమ అభినందనలు తెలిపారు.నేటి యువతకి మంచి స్ఫూర్తి ని, చక్కటి మార్గ నిర్దేశాన్ని అందించగలిగే విలక్షణమైన అతిథులు రావటం ఎంతో ఆనందదాయకమని అన్నారు. సమిష్టి సమన్వయం తో బెక్టాగన్ -2025 ను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బెక్టాగన్ -2025 కన్వీనర్ ప్రొఫెసర్ డి. నిరంజన్ బాబు నివేదికను సమర్పించి,వ్యయ ప్రయాసలతో కూడిన ఈ కార్యక్రమాలను నిర్వహించడంలో తమ వెన్నంటే ఉండి, కావలసిన ప్రోత్సాహాన్ని అందిస్తున్న బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతిక విద్యార్థులు ముఖ్యం గా %×అత్ఖ్వ, ×అంజాఅతీవ ఖఅఓ ×అఅశీఖ్వ% అనే సూత్రప్రాతిపదిక తో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సాధించ గలరని అన్నారు.బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కి ఉపకరించే విభిన్నమైన విలక్షణపోటీలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇవి విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి,వారు ఉన్నత శిఖరాల వైపు పయనించటానికి దోహదపడి, విలువైన వజ్రాలుగా మార్చగలవని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.1962 వ సంవత్సరం లో స్థాపించిన బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ బాపట్ల పరిసర ప్రాంత ప్రజల విద్యా అవసరాలను తీర్చిందని,బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల పురోభివృద్ధి లో విద్యాప్రదాత ముప్పలనేని శేషగిరిరావు పాత్ర మహోన్నతమైందని, మరువలేనిదని కొనియాడారు.బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ బెక్టాగన్ - 2025 ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు ఉపయోగపడే ఎటువంటి కార్యక్రమాలకైనా తమ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ముందుండి కావలసిన సహాయ సహకారాలను తప్పక అందిస్తుందని అన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రగతి పదం లో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని కోరారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోటుపల్లి ప్రసన్నకుమార్,చైర్మన్ ,మేనేజింగ్ డైరెక్టర్, ఎన్ ఎల్ సి ఇండియా లిమిటెడ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ జన్మభూమి, కర్మభూమి అయిన బాపట్ల తో ఉన్న అనుబంధాన్నినెమరువేసుకున్నారు. సాంకేతిక విద్యార్థులు అన్నీ కోణాలలోనూ కావలసిన సమర్థతను పెంపొందించు కోవాలని కోరుతూ,టీం వర్క్ ప్రాశస్త్యాన్ని వివరించారు. బెక్టాగన్ వంటి బృహత్తర కార్యక్రమాన్ని చక్కటి ప్రణాళికలతో నిర్వహిస్తున్న బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యానికి, అధ్యాపక బృందానికి తమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గౌరవ అతిథి గా విచ్చేసిన శైలజ వడ్లమూడి , వైస్ ప్రెసిడెంట్, సెక్యూరిటీ , ప్రైవసీ, ఈ పి ఆర్ డిజిటల్ సప్లై చైన్ ప్రసంగిస్తూ ఆధునిక సాంకేతిక రంగంలో రాణించాలి అంటే పట్టుదల, పరిశ్రమలతో పాటు ఇంటర్ డిస్సినరీ లెర్నింగ్ తప్పనిసరిగా ఉండాలని, ఇంజనీరింగ్ బ్రాంచ్ ఏదైనా నైపుణ్యం ఉన్న విద్యార్థులకు ఉపాధి అవకాశాల కు ఏమాత్రం కొరత లేదని స్పష్టం చేశారు. అతిధులను బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పాలకవర్గ సభ్యులు ఘనంగా సత్కరించారు.బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సంయుక్త కార్యదర్శి దొడ్డపనేని వెంకయ్య చౌదరి,కో- కన్వీనర్లు డా. కె.రాజేంద్ర, మరియు వి. మల్లికార్జునరావు ప్రసంగించారు. కార్యక్రమం ఆంగ్ల విభాగాధ్యక్షులు డా. పి.వి. నాగమల్లేశ్వరరావు పర్యవేక్షణ లో జరిగింది.కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు దొప్పలపూడి రామమోహన రావు, గెల్లి దిలీప్ కుమార్,కొల్లా వీరయ్య చౌదరి,కొమ్మినేని హరిపద్మ ప్రసాదరావు,వివిధ విభాగాల అధిపతులు, వివిధ సాంకేతిక కళాశాలల విద్యార్థులు,అధ్యాపక మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. పాల్గొని విజయవంతం చేశారు. వివిధ పోటీలలో విజేతలు గా నిలచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, జ్ఞాపికలను మరియు నగదు బహుమతులను బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పాలకవర్గ సభ్యులు అందచేశారు. అనంతరం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## అన్నవరం సెయింట్ మేరీస్ స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్..

ప్రారంభించిన ఎస్సై శ్రీ హరిబాబు..

**అన్నవరం ఫిబ్రవరి 28:- (ప్రజా జ్యోతి రిపోర్టర్) బి ఎస్ వి ప్రసాద్** నేషనల్ సైన్సు డే సంధర్భంగా అన్నవరం సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా స్థానిక ఎస్సై శ్రీహరిబాబు హాజరయ్యారు ఈ కార్యక్రమం సెయింట్ మేరీస్ స్కూల్ కరస్పాండెంట్ ఎం సూర్య ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం విద్యార్థుల తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్ట్ వర్కును ఎస్ఐ పరిశీలించారు అతిథిగా వచ్చిన ఎస్సై శ్రీ హరిబాబు ను స్కూల్ యాజమాన్యం సాలువతో సత్కరించి మేమెంటో అందజేశారు అనంతరం ఎస్సై విద్యార్థులకు మెడల్ అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ పి బెన్న బాబు నెల్లిపూడి గ్రామ ప్రముఖులు నరాల శ్రీనివాసరావు హై స్కూల్ ఎస్ఎంసి మాజీ చైర్మన్ బర్ల లోవరాజు స్థానిక జూనియర్ కాలేజ్ లెక్చరర్ లు సెయింట్ మేరీస్ స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



## చెత్త నుండి సంపద సృష్టిస్తాం పంచాయతీ కార్యదర్శి యస్.దుర్గాప్రసాద్.

**ఆచంట ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి న్యూస్ :** చెత్త నుండి సంపద సృష్టిస్తామని దానికి తగ్గట్టుగా గ్రామ ప్రజలు పంచాయతీ వారికి సహకరించాలని గ్రామ కార్యదర్శి దుర్గా ప్రసాద్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్, శుక్రవారం ప్రజాజ్యోతి విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, దానిలో భాగంగా తడి చెత్తను పొడి చెత్తను ఇంటి వద్దకు గ్రీన్ వెహికల్స్ వచ్చినప్పుడు వేరువేరుగా వేసేలా గ్రామ ప్రజలకు చెప్పడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో ప్లాస్టిక్ కవర్లను ఎవరు వినియోగించవద్దని ఇప్పటికే ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు రోగాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తున్నామని తెలియజేశారు.గ్రామ సర్పంచ్ గణేశుల శేషవాణి సుబ్బారావు కూడా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో రాజీ లేకుండా కష్టపడి పని చేస్తారని కాబట్టి గ్రామ ప్రజలు కూడా పంచాయతీ వారికి పూర్తి స్థాయిలో సహకరించి చెత్త నుండి సంపద సృష్టించడానికి, ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చడానికి సహాయ పడాలని పంచాయితీ కార్యదర్శి దుర్గాప్రసాద్ తెలియజేశారు.కాగా గ్రామస్తులు కూడా మునుపటి కంటే పంచాయతీ కార్యదర్శిగా దుర్గాప్రసాద్, భాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి గ్రామంలో త్రాగునీరు సమస్య లేకుండా చేయడంతో పాటు, డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించడం, వీధిలైట్లు వెలిగేలా చేయటం, పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించడం వంటివి చేయడంతో గ్రామంలో ఎటువంటి సమస్యలు లేవని గ్రామ ప్రజలు పలువురు తెలియజేశారు.

## పెన్షన్ల పంపిణీకి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసాం : పంచాయతీ కార్యదర్శి జీవీఎస్ఎన్ఎల్ నరసింహారావు.



**ఆచంట ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక పెన్షన్ల పంపిణీ మార్చి ఒకటో తారీఖున 100% పూర్తి చేయడానికి పగడ్బందీగా ఏర్పాట్లను చేసామని ఆచంట గ్రామపంచాయతీ సీనియర్ కార్యదర్శి జీవీఎస్ఎన్ఎల్ నరసింహారావు తెలిపారు. ఆచంట గ్రామంలో ఎంతో ఘనంగా వైభవంగా జరిగిన మహాశివరాత్రి వేడుకలును పురస్కరించుకుని పంచాయతీ కార్యదర్శి నరసింహారావు పంచాయతీ కార్మికులచే గ్రామాన్ని మొత్తం శుభ్రం చేయిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన మహాశివరాత్రిని పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా తమ వంతు బాధ్యతగా పంచాయతీ నుంచి కూడా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, భక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించామని తెలిపారు. అలాగే ఇంతకుముందు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గతవారం ఆచంట గ్రామ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త మరియు పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించామని అన్నారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో ఆచంట గ్రామాన్ని పూర్తిస్థాయి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి వ్యాపారులకు, ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు కూడా పూర్తిస్థాయి సహకారాలను అందిస్తున్నారని తెలియజేశారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచినీటి చెరువును శుభ్రం చేయి నీరు పెట్టడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. చెత్త నుండి సంపదను సృష్టించే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నామని తెలిపారు కాగా పంచాయతీ కార్యదర్శి గా నరసింహారావు నిర్వహిస్తున్న ఉద్యోగ బాధ్యతలు పట్ల ఆచంట గ్రామ ప్రజలు తమ సంతోషాన్ని తెలియజేశారు.

## ఎస్సై జి శ్రీహరిబాబుని సన్మానించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ కమిటీ



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్సై జి.శ్రీహరిబాబు ఇటీవల ఒక లాడ్జిలో ఉరివేసికొని చనిపోదామనుకున్నా ఒక విద్యార్థి ప్రాణాలను నిముషాల వ్యవధిలో కాపాడడానికి చేసిన సాహసాన్ని గుర్తించి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ మరియు జిల్లా కమిటీ సభ్యులు శుక్రవారం ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఐహెచ్ఆర్పీసీ,ఏఏసీబీఐ,ఏసీబీ ,ఎన్సీర్ సెంట్రల్ ప్రెసిడెంట్ చల్లా రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ప్రతి పోలీస్ వారు ఈ లాంటి సేవలు ప్రజలకు అందించాలని,ఇలాంటి కార్యక్రమాలకు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జాలరి వీరభద్రరావు,క్రైమ్ స్టేట్ ప్రెసిడెంట్ వేగిశెట్టి తాతారావు, ఓసీ సెల్ ప్రెసిడెంట్ బత్తుల రవి కుమార్,స్టేట్ లీగల్ సెల్ సభ్యులు బూర రమేష్ ప్రసాద్,కన్స్యూమర్ సెల్ సభ్యులు వీరేంద్ర,స్టేట్ ఆర్గనైజర్ మంకు సాంబ మూర్తి, బీసీ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మరియు జోనల్ ప్రెసిడెంట్ బచ్చుల శ్రీనివాసరావు మరియు జిల్లా కమిటీ చిటికెల నాని,పెయ్యాల అరుణ్ కుమార్,కర్రి లోవరాజు,గుత్తూర్తి వీరేశ్ బాబు, మర్రి సురేంద్ర ఎప్పుడు ముందుంటారని తెలిపారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఎస్సై జి.శ్రీహరిబాబు సేవలను కొనియాడారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి..

మంత్రి నారా లోకేష్ ను కోరిన..
ఎమ్మెల్యే సత్యప్రభ..



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 28:- (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** అసెంబ్లీ ప్రాంగణంలో సమాచార సాంకేతిక పరిజ్ఞానం,ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రివర్యులు నారా లోకేష్ ను కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో వివిధ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు, అదనపు తరగతి గదుల నిర్మాణం,పాఠశాలలకు ప్రహరీల నిర్మాణం, అసంపూర్ణంగా ఉన్న అంగన్వాడి భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# మీరు అందించిన సేవలు చిరస్మరణీయం..

పదవి విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం..
-పోలీస్ సిబ్బందిని సన్మానించిన అడిషనల్ ఎస్పీ..
-టి.పి. విఠలేశ్వర్..



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 28:-( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** అంకిత భావంతో పోలీసు శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ముప్వ సాయిబాబా, బాపట్ల ఏఆర్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పాతూరి వీరస్వామి లు ఈ రోజు పదవి విరమణ ఉండారు అనంతరం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అడిషనల్ ఎస్పీ ఘనంగా సన్మానించారు. సాయిబాబా 1993వ సంవత్సరంలో పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. ఒంగోలు పిటిసిలో ఆఫీస్ సబార్డినేట్ గా విధులు నిర్వహించారు. ఒంగోలు, బాపట్ల డిపిఓలలో వివిధ రకాల బాధ్యతలను నిర్వహించారు. 32 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి జూనియర్ అసిస్టెంట్ గా బాపట్ల డిపిఓ నందు విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందారు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వీరస్వామి 1991లో ఏపీఎస్పీ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. హైదరాబాద్ ఫస్ట్ బెటాలియన్ లో విధులు నిర్వహించి కన్వర్షన్ పై ఒంగోలు లోనే ఏఆర్ విభాగానికి బదిలీ అయ్యారు బాపట్ల జిల్లా నూతనంగా ఏర్పడిన అనంతరం బాపట్ల ఏఆర్ విభాగమునకు కేటాయించారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి హెడ్ కానిస్టేబుల్ స్థాయిలో పదవీ విరమణ పొందారు వీరిని ఉద్దేశించి అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు విశేష సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందుతున్నందున పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని కుటుంబంతో ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు పదవీ విరమణ పొందినప్పటికీ మీరు పోలీస్ కుటుంబ సభ్యులేనని, ఎలాంటి సమస్య ఉన్నా, ఎప్పుడైనా తమ దృష్టికి తెస్తే పరిశీలించి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఇతర పోలీసు అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కేదార్ మరణంపై అనుమానాలు



**హైదరాబాద్ :** ఆయనో ప్రొడ్యూసర్. దురదృష్టవశాత్తూ దేశం కాని దేశంలో చనిపోయాడు. ఆయన మరణం టాలీవుడ్‌ను కలచివేసింది. తెలంగాణలోని ప్రముఖులనూ కదిలించింది. కానీ ఇదంతా ఆయన మరణంతో వచ్చిన సానుభూతా?లేక బినామీగా ఉన్నాడన్న అనుమానంతో వచ్చిన సునామీనా.? దుబాయ్‌లో తీగలాగితే.. తెలంగాణలో ఎందుకు డొంక కదులుతోంది. ఇంతకూ ఆ ప్రొడ్యూసర్ దుబాయ్‌లో చనిపోవడం వెనుక ఏమైనా మిస్టరీ దాగుందా..? ఆయనకు రాజకీయ నేతలకు ఉన్న లింకేంటి..? టాలీవుడ్ ప్రముఖుల్లో ఎందుకింత ఆందోళన..? తెలంగాణ సీఎం వ్యాఖ్యల వెనుకున్న మర్మమేంటి..? అన్న చర్చ మొదలైంది.కేదార్ సెలగంశెట్టి.. టాలీవుడ్ నిర్మాత. ఆయన అకస్మిక మరణం..అటు టాలీవుడ్‌లో గుబులు పుట్టించగా.. రాజకీయాల్లో సెగలు రేపుతోంది. కేదార్ ఎలా చనిపోయాడో ఇప్పటివరకు దుబాయ్ పోలీసులు ప్రకటించలేదు. కానీ మన తెలంగాణలో ఆయన మరణంపై పొలిటికల్ పోస్టుమార్టం చాలా లోతుగా జరుగుతోంది?.అసలీ కేదార్ హిస్టరీ తవ్వితే.. తవ్వే కొద్దీ అనేక సంచలనాలు బయటపడుతున్నాయి. ముందుగా ఆయన దుబాయ్ కేంద్రంగా నిర్మాణ, స్థిరాస్తి రంగాల్లో వ్యాపారాలు నిర్వహించేవాడు. కేదార్ పైన నమ్మకంతో టాలీవుడ్ కు చెందిన పలువురు హీరోలు.. నిర్మాతలు.. దర్శకులు వందల కోట్లు పెట్టుబడులు పెట్టారు. వారికి కేదార్ బినామీగా వ్యవహరించాడని టాక్. తెలుగులో రెండు మూడు సినిమాలు కూడా ప్రొడ్యూస్ చేశాడు కేదార్. హీరో విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ తో గంగం గణేశా మూవీ తీశాడు. అదే ఉత్సాహంతో మరో రెండు భారీ ప్రాజెక్టులకు అడ్వాన్సులు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది.కేదార్ గతంలో న్యూజెర్సీలో నైన్ డైమ్ టెక్నాలజీస్ అనే కంపెనీకి డైరెక్టర్‌గా వ్యవహరించాడు. తర్వాత న్యూజెర్సీ నుంచి హైదరాబాద్‌కు మకాం మార్చి, టాలీవుడ్ పెద్దలతో పరిచయం పెంచుకున్నాడు. హైదరాబాద్‌లో ఉన్న పలువురు సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నేతలతోనూ కేదార్‌కు మంచి సంబంధాలు ఏర్పడ్డాయి. కేదార్ నిర్వహించే అనేక వ్యాపారాల్లో రాజకీయ నేతలకూ భాగస్వామ్యం ఉందని తెలుస్తోంది. అనతికాలంలోనే అటు సినిమా, ఇటు పబ్, రెస్టారెంట్ బిజినెస్‌ల్లో బిజీగా మారిపోయాడు కేదార్. ఒకవైపు సినిమాల నిర్మాణం, మరోవైపు పబ్బు బిజినెస్, ఇంకోవైపు రెస్టారెంట్ వ్యాపారం అంతా బాగానే నడిచింది. కానీ కేదార్ లైఫ్ 2024లో మరో టర్న్ తీసుకుంది. గతేడాది ఫిబ్రవరిలో ర్యాడిసన్ హోటల్‌పై జరిగిన దాడులతో కేదార్ పేరు ప్రముఖంగా వినిపించింది. డ్రగ్స్ పార్టీలో కేసు నమోదైన 11మంది నిందితుల్లో కేదార్ కూడా ఒకరు. డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా కేదార్‌కు పాజిటివ్‌గా రావడంతో.. ఏ5 నిందితుడిగా పోలీసులు చేర్చారు.డ్రగ్ కేసుకు సంబంధించి పలుమార్లు పోలీసుల విచారణకు కూడా హాజరయ్యాడు కేదార్. ఈ కేసు విచారణ సమయంలోనే కేదార్‌కు ఉన్న రాజకీయ పరిచయాలు బయటపడ్డాయి. దీంతో హైదరాబాద్ వదిలి దుబాయ్‌లోనే సెటిల్ అవ్వాలని కేదార్ నిర్ణయించుకున్నాడు. అప్పటి నుంచి దుబాయ్ కేంద్రంగా రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ వ్యాపారాలు చేస్తూ పలు లేక్‌వ్యూ ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రచారం ఉంది. దుబాయ్‌లోని ఓ పెద్ద ల్యాండ్ డెవలపింగ్ కంపెనీలో కేదార్ కీలక వాటాదారుగా ఉన్నారని కూడా చెబుతున్నారు. రియల్ ఎస్టేట్, కన్‌స్ట్ర క్షన్ కంపెనీలకు ఆ సంస్థ భూముల క్రయ విక్రయాలు నిర్వహిస్తోంది. దీంతో..టాలీవుడ్ ప్రముఖుల తరఫున కేదార్ ఆ కంపెనీలో భాగస్వామిగా ఉన్నారని సినీ, పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం సాగుతోంది. కేదార్ తొమ్మిది కంపెనీల్లో డైరెక్టర్ ? ఛైర్మన్ వంటి హోదాల్లో ఉన్నట్లు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి అందుతున్న సమాచారం.కేదార్ బాధ్యతలు తీసుకున్న మెజార్టీ కంపెనీలు కన్‌స్ట్రక్షన్,ఎంటర్‌టైన్‌మెంట్ రంగాలకు సం బంధించినవే. పలువురు అగ్రహీరోలతో పాటు పొలిటికల్ లీడర్స్ సైతం భారీగా పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. అంతేకాదు సినీ ? రాజకీయ ప్రముఖులు కేదార్ ఆహ్వానం మేరకు దుబాయ్ వెళ్లేవారు. వారికి సంబంధించిన పెట్టుబడులు.. లెక్కలు మొత్తం కేదార్‌కు మాత్రమే తెలుసు. ఇప్పుడు కేదార్ మరణంతో పెట్టుబడి పెట్టిన సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నేతల్లోనూ గుబులు మొదలైంది. దుబాయ్‌లో తన కూతురితో కలిసి ఓ ఈవెంట్‌కు హాజరైన కేదార్.. ఈవెంట్ ముగిసిన తర్వాత తన గదిలోకి వెళ్లి నిద్రపోయారు.అలా నిద్రలోనే చనిపోయారు.దుబాయ్ పోలీసులు కేదార్ మృతిని అనుమానాస్పద మృతిగా కేసు ఫైల్ చేశారు. ఇప్పటివరకు ఆయనెలా చనిపోయాడన్నది దుబాయ్ పోలీసులు ప్రకటించలేదు. ఈలోపు తెలంగాణలో కేదార్ డెడ్‌పై రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. ఢిల్లీలో కేదార్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడం, మృతుడికి మాజీ మంత్రికి సంబంధం ఉందని ఆరోపించడంతో కేదార్ డెడ్ మిస్టరీపై రాజకీయంగా అతిపెద్ద సంచలనమైంది. అయితే సీఎం రేవంత్ వ్యాఖ్యలకు మాజీ మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. హత్యలు, మరణాలు అంటూ అనవసర ఆరోపణలు చేస్తున్నారన్నారని.. దీనిపై ఎలాంటి విచారణకైనా సిద్ధమన్నారు కేటీఆర్.మరోవైపు మిస్టరీ మరణాలంటూ రేవంత్‌రెడ్డి తమపై కుట్ర చేస్తున్నారని?వివిధ కారణాలతో జరిగిన మరణాలను తమకు ఆపాదిస్తున్నారని మండిపడ్డారు బీఆర్ఎస్ లీడర్, ఎమ్మెల్సీ కవిత. మొత్తానికి కేదార్ మరణం రాజకీయ ప్రకంపనలకు వేదికైంది. అటు టాలీవుడ్‌లోనూ కలకలం సృష్టించింది. మరి కేదార్ మరణం సహజమా..? లేక ఏదైనా మిస్టరీ దాగుందా..? రాజకీయంగా వస్తున్న ఆరోపణల్లో వాస్తవమెంత..? అన్నది తేలాల్సి ఉంది.

# సరస్వతి పుష్కర పనులు వేగవంతంగా చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి :** సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, దేవాదాయ, విద్యుత్ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ 4, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ విభాగం 7, మిషన్ భగీరథ 15, దేవస్థానం ఇంజినీరింగ్ విభాగం 28, విద్యుత్ 11 మొత్తం 65 పనులు పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. త్వరలో ఎన్నికల కోడ్ ముగియనున్నందున పనులు సత్వరమే చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో జరిగే సరస్వతి పుష్కరాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నందున, అన్ని ఏర్పాట్లు ఏప్రిల్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాల కోసం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు క్రమబద్ధంగా పూర్తి చేయాలి అన్నారు. ముఖ్యంగా స్నానఘట్టాలు, రహదారులు, తాగునీటి సరఫరా, శానిటేషన్, విద్యుత్, భద్రత, పార్కింగ్ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పుష్కరాల నిర్వహణను విజయ వంతం చేయాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లుపై ఆయా శాఖల అధికారులు నిరాటంకం గా పర్యవేక్షణ చేయాలని, పనుల ప్రగతిపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పిఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ నిర్మల, విద్యుత్ శాఖ డీఈ పాపిరెడ్డి, దేవాదాయ శాఖ డిఈ, దేవస్థానం కార్య నిర్వహణ అధికారి, తహసీల్దార్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దయా బాబు జన్మదిన వేడుకలు..



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 28:-( ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తానికొండ దయబాబు జన్మదిన వేడుకలను శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు మందపాటి ఆంద్రేయ కూచిపూడి శ్యామ్ సుందర్రావు దగ్గుమల్లి రాణి కాగిత నాగభూషణకుమారి అడే వంశి అయినంపూడి శాలెం రాజు యోహాను చిన్న బాబు రమేష్ ప్రసాద్ నాగేశ్వరరావు యలమంద రవి సుశీల తదితరులు పాల్గొన్నారు

## నారాయణ స్కూల్ లో ఘనంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్..



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 28:- (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** నేషనల్ సైన్స్ డే సందర్భంగా బాపట్ల పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా తాము తయారుచేసిన వాటర్ సైకిల్, సోలార్ సిస్టం, హ్యూమన్ బాడీ సిస్టం, లంగ్స్ వర్కింగ్, హైడ్రాలిక్ లిఫ్ట్, డ్రోన్ సిస్టం ఎంతో అద్భుతంగా తయారు చేసి చూపరులను అబ్బురపరిచారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్యరాణి వైస్ ప్రిన్సిపల్ వీ.లక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మీ తిరుపతమ్మ, షారోన్ ,ప్రసన్న, సైన్స్ భవాని,ఏవో సాంబశివరావు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారిని ఆదుకోవడానికి మేమున్నామంటూ..

ఫ్రెండ్స్ ఆదర్శ యూత్..



**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 28:- (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కష్టాలలో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడూ ముందుకు వస్తుందని సభ్యుడు నందిపాటి సునీల్ శ్రీరామ్ అన్నారు. కర్లపాలెం మండలం కట్టావాద గ్రామానికి చెందిన కొండమూది నాగరాజు ఆటో తోలుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు అనుకోకుండా అనారోగ్యంతో బాధపడుతున్నాడు బాధితుడు చుట్టుపక్కల ఉన్న వారి ద్వారా తెలుసుకున్న ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులకు ఈ వార్త అందిన వెంటనే కర్లపాలెం మండలం శుక్రవారం కట్టవాద గ్రామానికి వెళ్లి ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతున్న పేదలకు చేదడుగా అండగా నిలుస్తూ వారికి కొంత ధైర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు పేదలకు అందించే సహాయాలకు తమ సంస్థ సభ్యులు సహకారం అందిస్తున్నారని చెప్పారు రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ వంతు పేదలని ఆదుకోవడానికి ముందుంటామని పేర్కొన్నారు అనారోగ్యంతో బాధపడుతున్న నాగరాజుకు మరికొందరు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా శ్రీనివాసరావు కోరారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, మద్దిబోయిన గోపి, బీమా కోటేశ్వరరావు, విన్నకోట శ్రీనివాసరావు, ఎర్రం శెట్టి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు నుంచి ప్రాణహాని ఉందని ఫిర్యాదు

**హైదరాబాద్ :** తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావుపై మరో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు హైదరాబాద్ లోని బాచుపల్లి పోలీసులు బీఆర్ఎస్ నేత హరీష్ రావుపై కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు సహా మరో ముగ్గురి నుంచి ప్రాణహాని ఉందని బాచుపల్లి పోలీసులను చక్రధర్ గౌడ్ ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సంతోష్ కుమార్, హరీష్ రావు, రాములు, వంశీలపై కేసు నమోదైంది. బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం హరీష్ రావు పై 351 (2) ఖీ/చి 3, (5) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ -1 వంశీ కృష్ణ, ఏ3 సంతోష్ కుమార్, ఏ4గా పరుశురాములు పేర్లను చేర్చిన పోలీసులు ఏ2గా హరీష్ రావు పేరు చేర్చారు. గతంలో హరీష్ రావుపై ఫోన్ టాపింగ్ ఆరోపణలు చేశారు

## మార్క్ చూపించిన మీనాక్షి

**హైదరాబాద్ :** డప్పుచప్పుళ్లు లేవు.. దండలు, సన్మానాలు లేవు, స్పెషల్ ఫ్లయిట్ లేదు.. కన్వాయ్, సెక్యూరిటీ లేదు.. సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలా హైదరాబాద్‌లో ల్యాండ్ అయ్యారు. ఆమె పేరే మీనాక్షి నటరాజన్. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్. వచ్చీ రావడంలోనే తన మార్క్ ఏంటో చూపించారు.టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశం కోసం హైదరాబాద్‌కు మీనాక్షి నటరాజన్ వచ్చారు. దిల్‌కుశ్ గెస్ట్‌హౌస్‌లో మీనాక్షి నటరాజన్‌ను కలుసుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ వెంట పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ఉన్నారు. అయితే ఈ భేటీకి అద్దంకి దయాకర్‌ను తన వెంట తీసుకెళ్లారు సీఎం రేవంత్.

## బిజినెస్

# ఎగిరే కారు వచ్చేస్తోంది

## కలను సాకారం చేసిన స్టార్టప్ కంపెనీ

అత్యవసర పని మీద దూర ప్రాంతానికి వెళ్లడానికి మీరు కారులో బయలుదేరారు. అనుకోకుండా మధ్యలో ట్రాఫిక్ లో చిక్కుకుపోయారు. మీ కారు ముందు, వెనుక అనేక వాహనాలు ఉండిపోయాయి. ఆ సమయంలో మీకు తప్పనిసరిగా ఓ ఆలోచన వస్తుంది. కారుకు రెక్కలు ఉండే చక్కగా ఎగిరిపోవచ్చని అనుకుంటారు. కానీ అది సాధ్యకాదని తెలిసి ఊరుకుంటారు. ఎన్ని గంటలైనా అక్కడే వేచి ఉండి ట్రాఫిక్ క్లియర్ అయ్యాక మీ ప్రయాణం కొనసాగిస్తారు. అయితే ఇలాంటి సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభించనుంది. ట్రాఫిక్ జామ్ అయినప్పుడు, ఎగురుకుంటూ వెళ్లే కొత్త కారు త్వరలో విడుదల కానుంది. అమెరికాలోని అలెఫ్ ఏరోనాటిక్స్ అనే స్టార్టప్ కంపెనీ ప్రపంచంలోనే మెట్టమెదటిసారిగా ఎగిరే కారును తయారు చేసింది. దీన్ని కాలిఫోర్నియాలో ప్రయోగాత్మకంగా ఆవిష్కరించింది. ఆ కారు నెలపై నడుస్తూ, దారిలో పార్కింగ్ చేసిన ఓ కారుపై ఎగురుతూ వెళ్లింది. దాన్ని దాటాక సురక్షితంగా నేలపై దిగింది. ఈ వీడియోను ఆ కంపెనీల సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రమాదాలు జరిగినప్పుడు, రోడ్డుపై చెట్లు, రాళ్లు పడిపోయినప్పుడు, అత్యవసరం సమయంలో ఈ ఎగిరే కారు చాలా ఉపయోగంగా ఉంటుంది. అలెఫ్ ఏరోనాటిక్స్ కంపెనీ సీఈవో జిమ్ దుఖోవ్నీ మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతికతకు ఎగిరే కారు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. రైట్ బ్రదర్స్ కు తొలిసారిగా విమానాన్ని నడిపినప్పుడు కలిగిన భావనే ఇప్పుడు తమకు కలిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలకు సరికొత్త రవాణా సాధనం అందిస్తున్నామన్నారు. ఎగిరే కారు డిజైన్ క్వాడ్ కాప్టర్ డ్రోన్ మాదిరిగా కనిపిస్తుంది. బయట రోటర్ బ్లేడ్లు ఏర్పాటు చేశారు. రోడ్డు మీద నడిచే కారుకు భిన్నంగా



రూపొందించారు. వాహనం చాసిస్ లోపల దాని రోటర్ బ్లేడ్లు దాగి ఉంటాయి. ఈ వాహనం పూర్తిగా విద్యుత్ తో నడుస్తుంది. రోడ్డుపై ప్రయాణించినప్పుడు సుమారు 320 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. అలాగే దాదాపు 160 కిలోమీటర్ల విమానం రేంజ్ వస్తుంది. సంపన్నులతో పాటు సామాన్యులకు కూడా ఈ కారును అందుబాటులోకి తీసుకురావడానికి కంపెనీ ప్రయత్నాలు చేస్తోంది. ఎగిరే కారుకు సంబంధించిన మోడల్ ఏ ఉత్పత్తిని ఈ ఏడాది చివరిలో అలెఫ్ ఏరోనాటిక్స్ కంపెనీ ప్రారంభించనుంది. దాని కోసం ఇప్పటికే 3,300 కంటే ఎక్కువ ఆర్డర్లు అందుకుంది. అందరికీ సకాలంలో కార్లను అందించడం కోసం పుకారా ఏరో, ఎంవైసీ కంపెనీతో ఒప్పందం కూడా చేసుకుంది. ఎయిర్ బస్, బోయింగ్ కోసం ఏవిగేషన్ గ్రేడ్ భాగాలను ఉత్పత్తి చేయడంలో పుకారా కంపెనీ ప్రసిద్ధి చెందింది. అన్ని రకాల రోడ్లపై ఎగిరే కారు చక్కగా పరుగులు తీస్తుంది. అవసరమైనప్పుడు నిలువుగా పైకి ఎగురుతుంది. రోడ్డుపై అడ్డుగా ఉన్న వాహనాలపై నుంచి ఎగురుతూ పోతుంది. వాటిని దాటాక చాలా సురక్షితంగా నేలపై దిగుతుంది. త్వరలో ఉత్పత్తి జరగనున్న మోడల్ ఏ ఎగిరే కారు ధర 3 లక్షల డాలర్లు ఉండవచ్చని చెబుతున్నారు.

### మార్కెట్లోకి డిప్లోస్ మాక్స్ ఇ-స్కూటర్ విడుదల



న్యూమెరస్ మోటార్స్ తన విక్రయాలను తెలుగు రాష్ట్రాలకు విస్తరించింది. ఈ విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ తమ మల్టీయుటిలిటీ ఇ-స్కూటర్, డిప్లోస్ మాక్స్‌ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మార్కెట్లోకి విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లో దీన్ని న్యూమెరస్ ఇండియా ఇంజినీరింగ్ వైస్ ప్రెసిడెంట్ సౌందరరాజన్ ఆవిష్కరించారు. 2026 మార్చి ముగింపు నాటికి తెలుగు రాష్ట్రాల్లో 40 డీలర్‌షిప్‌లకు విస్తరించనున్నట్లు సౌందరరాజన్ మీడియాతో వెల్లడించారు. ప్రస్తుతం ఎపి, తెలంగాణలో మూడు అవుట్‌లెట్‌లు ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా 40 డీలర్‌షిప్‌లను కలిగి ఉన్నామని.. వచ్చే ఏడాది మార్చి నాటికి 170 అవుట్‌లెట్‌లకు విస్తరించను న్నామని చెప్పారు. నాలుగేళ్ల పలు పరీక్షల తర్వాత డిప్లోస్ మ్యాక్స్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. వచ్చే జూన్‌లో మరో క్రాస్‌ఓవర్‌ను విడుదల చేయడానికి కసరత్తు జరుగుతోందన్నారు. 2027లో ఇవి త్రిచక్ర వాహనాన్ని అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డిప్లోస్ మాక్స్ హైదరాబాద్ ఎక్స్‌షోరూం ధరను రూ.1,12,199గా నిర్ణయించామన్నారు. ఇందులో రెండు బ్యాటరీలను ఉపయోగించామన్నారు. ఒక్క సారి చార్జింగ్‌తో 140 కిలోమీటర్ల మేర ప్రయాణించవచ్చన్నారు.

### పిఎంఒకు ఇన్ఫోసీస్ ట్రైనీ ఉద్యోగుల ఫిర్యాదు..!




దేశంలోనే రెండో అతిపెద్ద టెక్ కంపెనీ ఇన్ఫోసిస్ ఇటీవల శిక్షణ పొందుతున్న 400 మంది ట్రైనీలను అనుహ్యంగా తొలగించడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమను అన్యాయంగా తొలగించారని ట్రైనీ ఉద్యోగులు ప్రధాన మంత్రి కార్యాలయం (పిఎంఒ)కు ఫిర్యాదు చేశారని రిపోర్టులు వస్తోన్నాయి. కర్ణాటకలోని మైసూరు క్యాంపస్‌లో శిక్షణ పొందుతున్న ట్రైనీలకు ఉద్వాసన పలకగా.. అందులో దాదాపు 100 మంది పైగా పిఎంఒకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించింది. ఈ అంశంలో జోక్యం చేసుకొని తమ ఉద్యోగాలు తిరిగి ఇప్పించాలంటూ ట్రైనీలు కోరినట్లు తెలిసింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఆ సంస్థపై తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారని సమాచారం. ఫిబ్రవరి 7వ ట్రైనీలను 50 మందితో కూడిన బ్యాచ్‌లుగా పిలిచి వారితో మ్యూచువల్ సెపరేషన్ లెటర్లపై సంతకాలు చేయించుకుంది. సాయంత్రం 6 గంటల్లోపు 400 ట్రైనీలంతా క్యాంపస్‌ను వీడాలని ఆదేశాలు జారీ చేసింది. ఏకంగా పలువురిని బౌన్సర్లను ఉపయోగించి బయట నెట్టించారనే ఆరోపణలు వచ్చాయి.

# మార్కెట్‌ను షేక్ చేస్తున్న రివోల్ట్ ఈవీ బైక్

భారతదేశంలో ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా పెరుగుతుంది. ఈవీ వాహనాల్లో స్కూటర్ల సేల్స్ గణనీయంగా ఉన్నాయి. అయితే ఈవీ బైక్స్ మార్కెట్‌లో తమ హవా చూపించుకోవడానికి చాలా కంపెనీలు నూతన ఈవీ బైక్స్‌ను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ రివోల్ట్ ఆర్‌వీ బ్లేజ్‌ఎక్స్ పేరుతో నూతన ఈవీ బైక్‌ను లాంచ్ చేసింది. రివోల్ట్ మోటార్స్ అధికారికంగా ఆర్‌వీ బ్లేజ్‌ఎక్స్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ బైక్ ధర రూ.1,14,990 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. ఆర్‌వీ బ్లేజ్‌ఎక్స్ స్టెర్లింగ్ సిల్వర్ బ్లాక్, ఎక్లిప్స్ రెడ్ బ్లాక్ రంగుల్లో కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. ఈ బైక్‌కు సీటు కింద ఛార్జింగ్ కంపార్ట్మెంట్ ఉంటుంది. ఈ బైక్ 4జీ టెలిమాటిక్స్, జీపీఎస్ నావిగేషన్, మొబైల్ కనెక్టివిటీ, జియో-ఫెన్సింగ్, ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్స్‌తో ఆకట్టుకుంటుంది. ఆర్‌వీ బ్లేజ్‌ఎక్స్ బైక్‌లో ఆరు అంగుళాల ఎల్‌సీడీ డిజిటల్ క్లస్టర్ ఆకట్టుకుంటుంది. అలాగే రైడింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఆర్‌వీ బ్లేజ్‌ఎక్స్ సీబీఎస్ బ్రేకింగ్, టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు, ట్విన్ షాక్ అబ్జార్బర్లతో వస్తుంది. రివోల్ట్ ఆర్‌వీ బ్లేజ్‌ఎక్స్ 4 కేడబ్ల్యూ పీక్ పవర్ మోటార్‌తో వస్తుంది. అందువల్ల ఈ బైక్ గంటకు 85 కి.మీ. గరిష్ట వేగాన్ని అందిస్తుంది. అలాగే ఓ సారి ఛార్జ్ చేస్తే 150 కి.మీ. పరిధిని అందిస్తుంది. ఈ బైక్‌ను కేవలం



80 నిమిషాల్లో 80 శాతం మేర చార్జింగ్ చేయవచ్చు.

# నాకు ఇదే చివరి ఐసీసీ టోర్నీ

## స్పోర్ట్స్

## స్టార్ క్రికెటర్ కామెంట్స్ వైరల్

సౌతాఫ్రికా వెటరన్ బ్యాటర్ రాసీ వాన్ డెర్ డసెన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తన కెరీర్‌లో చాంపియన్స్ ట్రోఫీ-2025 చివరి ఐసీసీ టోర్నీ కాబోతుందని పేర్కొన్నాడు. అయితే, తన రిటైర్మెంట్ అంశం గురించి ఇప్పుడే చెప్పలేనని.. ఇది మాత్రం వాస్తమని అన్నాడు.

**అఫ్గన్‌తో మ్యాచ్‌లో అర్ధ శతకం**

కాగా ఫిబ్రవరి 19న పాకిస్తాన్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ మొదలుకాగా.. సౌతాఫ్రికా తమ తొలి మ్యాచ్‌లో అఫ్గనిస్తాన్‌ను ఎదుర్కొంది. కరాచీలో జరిగిన ఈ మ్యాచ్‌లో డసెన్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి అర్ధ శతకంతో అదరగొట్టాడు. కేవలం 46 బంతుల్లోనే 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 52 పరుగులు సాధించాడు.

**నాకు ఇదే ఆఖరి ఐసీసీ టోర్నీ**

తదుపరి సౌతాఫ్రికా ఆస్ట్రేలియాతో తలపడాల్సి ఉండగా వర్షం కారణంగా రావల్పిండిలో బుధవారం జరగాల్సిన మ్యాచ్ రద్దై పోయింది. ఈ క్రమంలో మార్చి 1న తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భాగంగా సౌతాఫ్రికా ఇంగ్లండ్‌ను ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో ఈఎస్‌పీఎన్‌క్రిక్‌ఇన్ఫోతో మాట్లాడిన డసెన్.. "నాకు ఇదే ఆఖరి ఐసీసీ టోర్నీ అని కచ్చితంగా చెప్పగలను.



ఇందుకోసం ముందుగా నేనేమీ ప్రణాళికలు రచించుకోలేదు. మేనేజ్‌మెంట్ కూడా నాపై ఎలాంటి ఒత్తిడి పెట్టలేదు. కానీ ఇదే నిజం. నా కెరీర్ చరమాంకానికి చేరుకుంది. ప్రొటిస్ తరపున క్రికెట్ ఆడటంమే నా ఏకైక లక్ష్యం. దేశానికి ప్రాతినిధ్యం వహించడం కంటే గొప్ప విషయం మరొకటి ఉండదు.

**ప్రొటిస్ తరపున కొనసాగుతా**

చాలా మంది రిటైర్మెంట్ తర్వాత లీగ్ క్రికెట్ ఆడతావా? అని అడుగుతున్నారు. ఏమో ఇప్పుడే కచ్చితంగా చెప్పలేను. కానీ లీగ్ క్రికెట్‌లో ఆడాలన్న తపన నాలో ఉంది. అయితే, ముందుగా చెప్పినట్లు సౌతాఫ్రికాకు ఆడటమే నా మొదటి ప్రాధాన్యం. ఒకవేళ ఇంకో సెంట్రల్ కాంట్రాక్టు దక్కితే కచ్చితంగా ప్రొటిస్ తరఫున కొనసాగుతా" అని తన మనసులోని భావాలను పంచుకున్నాడు. కాగా 36 ఏళ్ల రాసీ వాన్ డెర్ డసెన్ 2018లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. సౌతాఫ్రికా తరఫున ఇప్పటి వరకు 18 టెస్టులు, 69 వన్డేలు, 50 టీ20 మ్యాచ్‌లు ఆడి.. ఆయా ఫార్మాట్లలో వరుసగా 905, 2516, 1257 పరుగులు చేశాడు. వన్డేల్లో అతడి ఖాతాలో ఆరు శతకాలు ఉన్నాయి.

**చాంపియన్స్ ట్రోఫీ-2025లో సౌతాఫ్రికా జట్టు**

ర్యాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), టోనీ డి జోర్జి, తెంబా బావుమా (కెప్టెన్), రాసీ వాన్ డెర్ డసెన్, ఐడెన్ మార్క్రమ్, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, లుంగి ఎన్గిడి, హెన్రిచ్ క్లాసెన్, తబ్రేజ్ షంసీ, ట్రిస్టన్ స్టబ్స్, కార్బిన్ బాష్.

## ఐపీఎల్‌తో పోటీకి దిగిన పాకిస్తాన్ సూపర్ లీగ్..



పాకిస్తాన్ సూపర్ లీగ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో నేరుగా పోటీకి దిగింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు పీఎస్‌ఎల్ 10వ ఎడిషన్ షెడ్యూల్‌ను ఇవాళ (ఫిబ్రవరి 28) ప్రకటించింది. ఈ షెడ్యూల్ ఐపీఎల్-2025 షెడ్యూల్‌తో క్లాష్ అవుతుంది. పీఎస్‌ఎల్ 10వ ఎడిషన్ ఏ?ప్రిల్ 11 నుంచి ప్రారంభమవుతుంది. మే 18న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. ఐపీఎల్ 17వ ఎడిషన్ మార్చి 22న ప్రారంభమై, మే 25న ముగుస్తుంది. ఐపీఎల్‌లో పాల్గొనే విదేశీ ప్లేయర్లను ఇరకాటంలో పెట్టేందుకే పీసీబీ పీఎస్‌ఎల్‌ను ఐపీఎల్ డేట్స్‌లో ఫిక్స్ చేసింది. పీఎస్‌ఎల్-2025 విషయానికొస్తే.. ఈ సీజన్‌లో మొత్తం 34 మ్యాచ్‌లు (6 జట్లు) జరుగనున్నాయి. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో రెండు ఎలిమినేటర్ మ్యాచ్‌లు, ఫైనల్ సహా 13 మ్యాచ్‌లు జరుగనున్నాయి. రావల్పిండి స్టేడియం క్వాలిఫయర్-1 సహా 11 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనుంది. కరాచీ మరియు ముల్తాన్ స్టేడియాల్లో తలో ఐదు మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ సీజన్‌లో మూడు డబుల్ హెడర్ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఇందులో రెండు వీకెండ్‌లో (శనివారం) జరుగనుండగా.. ఓ డబుల్ హెడర్ పాక్ నేషనల్ హాలిడే లేబర్ డే రోజున జరుగనుంది. లీగ్ ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇస్లామాబాద్ యునైటెడ్ టూ టైమ్ ఛాంపియన్స్ లాహోర్ ఖలందర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రావల్పిండి క్రికెట్ స్టేడియంలో జరుగనుంది. ఈ సీజన్‌లో ఓ ఎగ్జిబిషన్ మ్యాచ్ కూడా జరుగనుంది. ఏప్రిల్ 8న పెషావర్‌లో ఈ మ్యాచ్ జరుగనుంది. ఈ మ్యాచ్‌లో పాల్గొనే జట్లపై త్వరలో ప్రకటన వెలువడనుంది.

## ఉత్కంఠ పోరులో.. ఇంగ్లండ్ మాస్టర్స్‌పై విండీస్ ఘన విజయం

ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో  లో వెస్టిండీస్ మాస్టర్స్ వరుసగా రెండో విజయం సాధించింది. తొలుత ఆస్ట్రేలియా మాస్టర్స్‌ను ఓడించిన విండీస్ జట్టు.. తాజాగా ఇంగ్లండ్‌పై గెలుపొందింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన పోరులో ఎనిమిది పరుగుల స్వల్ప తేడాతో గేల్ బృందం గట్టెక్కింది. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటి రిటైర్ అయిన క్రికెటర్ల మధ్య ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ నిర్వహిస్తున్నారు. గతేడాదే మొదలుకావాల్సిన ఈ పొట్టి ఫార్మాట్ లీగ్ వివిధ కారణాల వల్ల వాయిదా పడింది. ఈ క్రమంలో ఫిబ్రవరి 22న %×మీ% మొదలైంది. భారత్‌తో పాటు శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, వెస్టిండీస్ మాస్టర్స్ జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ క్రమంలో.. ఫిబ్రవరి 24న తమ తొలి మ్యాచ్‌లో భాగంగా వెస్టిండీస్ మాస్టర్స్



ఆస్ట్రేలియా మాస్టర్స్‌తో తలపడింది. బ్రియన్ లారా కెప్టెన్సీలో ఆడిన విండీస్.. ఏడు వికెట్ల తేడాతో కంగారూ జట్టును ఓడించి తొలి విజయం నమోదు చేసింది.

**గేల్ మెరుపు ఇన్నింగ్స్**

ఇక గురువారం రాత్రి తమ రెండో మ్యాచ్ ఆడిన వెస్టిండీస్.. ఇంగ్లండ్‌ను ఢీకొట్టింది. ఈసారి నవీ ముంబై వేదికగా క్రిస్‌గేల్ సారథ్యంలో బరిలోకి దిగిన కరేబియన్ జట్టు.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లలో డ్వేన్ స్మిత్ 25 బంతుల్లో 35 పరుగులు చేయగా.. గేల్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 19 బంతుల్లోనే మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాది 39 పరుగులు సాధించాడు. మిగతా వాళ్లలో నర్సింగ్ డియోనరైన్(23 బంతుల్లో 35 నాటౌట్), ఆష్లే నర్స్(13 బంతుల్లో 29) రాణించారు. ఇంగ్లండ్ మాస్టర్స్ బౌలర్లలో మాంటీ పనేసర్ మూడు వికెట్లు తీయగా.. క్రిస్ షోఫీల్డ్ రెండు, క్రిస్ ట్రెమ్లెట్ ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ మాస్టర్స్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఇయాన్ బెల్ ఒక్క పరుగుకే నిష్క్రమించాడు.



# ‘రజినీకాంత్ కూలీ మూవీ.. అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో’

టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మధుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజనీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



# మనసు మార్చుకుంటున్న వీరమల్లు ?

ఫిబ్రవరి నెల అయిపోయింది. మార్చిలోకి అడుగుపెట్టబోతున్నాం. ముందు నుంచి చెబుతూ వచ్చిన ప్రకారమైతే హరిహర వీరమల్లు విడుదలకు ఇంకో 27 రోజులు మాత్రమే ఉంది. ఇంకొంత షూట్ బాలన్స్ ఉందని టాక్. పవన్ కళ్యాణ్ మరో నాలుగైదు రోజులు డేట్స్ ఇస్తే అయిపోతుందట. కానీ ఆరోగ్యం, అసెంబ్లీ సమావేశాలు తదితర కారణాలు స్పీడ్ బ్రేకర్స్ లా మారాయి. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాట ప్రకారం వీరమల్లు రావడం అనుమానంగానే ఉంది. అందుకే మార్చ్ 28, 29 రావాలని ఫిక్సయిపోయిన నితిన్ రాబిన్ హుడ్, సితార సంస్థ మ్యాడ్ స్క్వేర్ రెండూ ప్రమోషన్ల వేగాన్ని అమాంతం పెంచే పనిలో పడ్డాయి. ఒకవేళ వీరమల్లు వాయిదా తప్పని పక్షంలో ఏప్రిల్ 11, 18 రెండు తేదీలను పరిశీలిస్తున్నట్టు సమాచారం. అనుష్క ఘాటీ కనక మూడో వారం నుంచి తప్పుకుంటే ఆ డేట్ సానుకూలంగా ఉంటుంది. కానీ ప్రస్తుతానికి యువి క్రియేషన్స్, దర్శకుడు క్రిష్ పోస్ట్ పోన్ గురించి ఎలాంటి సూచనలు ఇవ్వడం లేదు. నిర్ణయం మార్పు లేదనే తరహాలోనే సంకేతం ఇస్తున్నారు. ఒకవేళ పదకొండు అనుకుంటే కేవలం రెండు వారాల సమయం సరిపోతుందా అంటే ఠక్కున చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటిదాకా టీజర్, రెండు లిరికల్ వీడియోస్ మాత్రమే వచ్చాయి. అసలైన ట్రైలర్ ఎప్పుడు వస్తుందో క్లారిటీ లేదు. సో ఏదో ఒకటి నిర్మాత ఏఎం రత్నం టీమ్ నుంచి అఫీషియల్ నోట్ రావడం అవసరం. ఒకవేళ మార్చి 28 అనుకుంటే పబ్లిసిటీ ప్లాన్ మార్చుకోవాలి. లేదంటే మారిన సంగతిని ప్రకటించాలి. హైప్ విషయంలో ఇంకా వెనుకబడే ఉన్న హరిహర వీరమల్లు ఓపెనింగ్స్ పరంగా ఫ్యాన్స్, జనసేన వర్గాల నుంచి మద్దతు పుష్కలంగా ఉంటుంది.

## ‘రజినీకాంత్ కూలీ మూవీ.. అందుకే సెట్‌కు వెళ్లానన్న హీరో’

టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ తాజాగా మజాకా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. నక్కిన త్రినాథరావు డైరెక్షన్‌లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో రీతూవర్మ హీరోయిన్‌గా నటించారు. మన్మధుడు హీరోయిన్ అన్షు కీలక పాత్రలో కనిపించారు. అయితే ఇటీవల తన మూవీ ప్రమోషన్లలో భాగంగా పలు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తనకెదురైన ఓ ప్రశ్నకు సందీప్ సమాధానమిచ్చారు. రజినీకాంత్ కూలీ మీరు నటిస్తున్నారా? ??అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. తనపై వస్తున్న వార్తలపై సందీప్ కిషన్ క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఆయన ఏమన్నారో మనం ఓ లుక్కేద్దాం. రజినీకాంత్ మూవీ కూలీలో తాను నటించడం లేదని సందీప్ కిషన్ అన్నారు. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన ఫ్రెండ్ కావడంతోనే కూలీ సెట్‌కు వెళ్లానని తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్రపై వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలేనని వెల్లడించారు. నేను దాదాపు 45 నిమిషాల పాటు కూలీ సినిమాను వీక్షించానని సందీప్ వివరించారు. ఈ మూవీ కచ్చితంగా రూ.1000 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని తెలిపారు. రజినీకాంత్ సార్ ఖాతాలో మరో బ్లాక్ బస్టర్ ఖాయమని మన యంగ్ హీరో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లోకేశ్ కనగరాజ్‌తో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. కాగా.. కూలీ మూవీ సెట్స్ నుంచి లోకేష్ కనగరాజ్, సూపర్ స్టార్ రజనీకాంత్‌తో సందీప్ కిషన్ ఉన్న ఫోటో వైరల్ కావడంతో ఆయన నటిస్తున్నారంటూ వార్తలొచ్చాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో అక్కినేని నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్ లాంటి అగ్రతారలు నటిస్తున్నారు. ఇదిలా ఉంటే పూజా హెగ్డే అధికారికంగా ఈ ప్రాజెక్ట్‌లో చేరింది. ఈ విషయాన్ని ఫిబ్రవరి 27 న మేకర్స్ వెల్లడించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ చిత్కరం బంగారం స్మగ్లింగ్ మాఫియా చుట్టూ తిరిగే యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నరు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతమందిస్తున్నారు.



# కళ్యాణ్ రామ్ 21 ఆలస్యానికి కారణమేంటి



నందమూరి కళ్యాణ్ రామ్ తెర మీద కనిపించి ఏడాది దాటేసింది. 2023 డిసెంబర్ లో డెవిల్ రిలీజయ్యాక మళ్ళీ దర్శనం లేదు. దీంతో పాటు అదే ఏడాది అమిగోస్ రూపంలో మొత్తం రెండు ఫ్లాపులు చవి చూసి కొంత బ్రేక్ తీసుకున్నాడు. అయితే తన ఇరవై ఒకటవ సినిమా మీద మంచి అంచనాలే నెలకొన్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ సంవత్సరానికి పైగానే నిర్మాణంలో ఉంది. పలు టైటిల్స్ ప్రచారంలోకి వచ్చాయి. మెరుపు, రుద్ర అంటూ ఫిలిం నగర్ లో మాట్లాడుకున్నారు కానీ ఫైనల్ గా ఏది ఫిక్స్ చేస్తారనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదు.షూట్ చివరి దశకు చేరుకుంది. మేజర్ ఫేమ్ సయీ మంజ్రేకర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో మరో ప్రధాన ఆకర్షణ సీనియర్ హీరోయిన్ విజయశాంతి. సరిలేరు నీకెవ్వరు తర్వాత ఎట్టి పరిస్థితుల్లో నటించను అని చెప్పిన రాములమ్మ ఈ కళ్యాణ్ రామ్ కథ విపరీతంగా నచ్చడం వల్ల ఒకే చెప్పారు. పైగా కర్తవ్యం పోలీస్ ఆఫీసర్ వైజయంతి పాత్రని రీ క్రియేట్ చేయడంతో ప్రత్యేక అంచనాలు నెలకొన్నాయి. విరూపాక్ష, మంగళవారం ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చడం మరో అట్రాక్షన్. ఇన్ని ప్రత్యేకతలు ఉన్నప్పుడు సరైన రీతిలో ప్రమోషన్ చేసుకుంటే ఖచ్చితంగా అంచనాలు రేపొచ్చు. ఆలస్యానికి పలు కారణాలు వినిపిస్తున్నాయి. ఓటిటి డీల్ తో పాటు వేసవి మొత్తం పెద్ద సినిమాలతో రిలీజ్ డేట్లు లాకైపోవడంతో సరైన తేదీ కోసం చూస్తున్నారట. దేవరతో తమ్ముడు జూనియర్ ఎన్టీఆర్ బ్లాక్ బస్టర్ అందుకున్నాక అన్న కళ్యాణ్ రామ్ హిట్ కొట్టాలని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com